Follow: @ANNTELUGU
23-01-2025
# మహా పత్రిక
గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 52 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## బిల్స్ గేట్స్‌తో సీఎం చంద్రబాబు భేటీ

### మైక్రోసాఫ్ట్‌తో హైదరాబాద్ రూపురేఖలు మారాయి

**అమరావతి, మహా:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిను చాలా కాలం తర్వాత కలవడం ఆనందంగా ఉందని మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తన సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతోంది. ఈ సదస్సులో మైక్రో సాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌తో సీఎం చంద్రబాబు, ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సమావేశమనంతరం బిల్స్ గేట్స్ పైవిధంగా స్పందించారు. అంతకుముందు బిల్స్ గేట్స్‌తో సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బిల్స్ గేట్స్‌తో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తమపై నమ్మకంతో మైక్రోసాఫ్ట్ కేంద్రాన్ని నెలకొల్పడం ద్వారా హైదరాబాద్ రూపురేఖలు మారి పోయిన విషయాన్ని ఈ సందర్భంగా బిల్ గేట్స్‌కు గుర్తు చేశారు.

టాప్ న్యూస్



### భారత్‌కు ట్రంప్ తొలి ప్రాధాన్యం

- జైశంకర్‌తో భేటీ అయిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- ట్వీట్‌లో వివరాలు వెల్లడి

02

### ఆటో డ్రైవరన్నా థ్యాంక్స్..




- సైఫ్‌ను ఆసుపత్రికి తరలించిన భజన్ సింగ్
- నెట్టింటా ఫోటో వైరల్
- ప్రశంసిస్తున్న నెటిజన్స్


02

### అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు సన్న బియ్యం ఇవ్వబోతున్నాం

- సీఎం రేవంత్ ఆలోచనను అందరూ అభినందించాలి
- తప్పుడోవ పట్టిస్తున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలి
- బీఆర్ఎస్ ఒక్క కార్డూ ఇవ్వలే
- రేషన్ కార్డుల జారీపై మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్



03



### జాతీయ ఆరోగ్య మిషన్ మరో ఐదేళ్లు పొడిగింపు

- ముడి జనుము ఎంఎస్‌పీ 6 శాతం పెంపు
- ప్రధాని మోదీ సారథ్యంలో కేంద్ర కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

03




### ఒకే వేదికపై ముగ్గురు సీఎంలు

- ఏపీ, మహా సీఎంలతో రేవంత్
- దావోస్‌లో మరో ఆసక్తికర పరిణామం

03



### వర్మతో విభేదాలు

- ఊర్మిళ క్లారిటీ
- మళ్లీ వర్మతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి

03

# ఫైన్ కట్టు పుష్పా

### పుష్పా నిర్మాతలకు రూ.150 కోట్ల ఫైన్?

### రూ.500 కోట్లకు దొరకని లెక్కలు

- సుకుమార్ ఇంట్లో కూడా తనిఖీలు
- మళ్ళీ అల్లు అర్జున్ ఇంట్లో కూడా సోదాలు చేసే ఛాన్స్
- గేమ్ ఛేంజర్ కష్టాలు సులువుగా తీర్చినందుకే దిల్ రాజుపై డౌట్
- నాడు బాహుబలి ప్రొడ్యూసర్ శోభు దగ్గర 60కోట్ల గుర్తింపు
- నేడు పుష్ప నిర్మాతల దగ్గర లెక్కల తకరారు..
- నా ఒక్కడి ఇంటిమీద కాదు.. ఇండస్ట్రీ అంతా రైడ్స్ జరుగుతున్నాయి- దిల్ రాజు
- రెండు రోజులుగా తనిఖీలు

హైదరాబాద్ నగరంలో సినీ ప్రముఖుల ఇళ్లలో రెండో రోజు ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున ఏకకాలంలో 55 ఐటీ బృందాలతో మొదలైన ఈ తనిఖీలు బుధవారం కూడా కొనసాగుతున్నట్లు ఐటీ వర్గాలు వెల్లడించాయి. 'సంక్రాంతికి వస్తున్నాం', 'గేమ్ ఛేంజర్' చిత్రాల నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేస్తున్నారు. ఐటీ సోదాలపై నిర్మాత దిల్‌రాజు స్పందించారు. ఐటీ సోదాలు తన ఒక్కడిపై జరగడం లేదని, ఇండస్ట్రీపై మొత్తం జరుగుతున్నాయని అన్నారు. అదేవిధంగా పుష్ప 2 సినిమా నిర్మించిన మైత్రీ మూవీస్ నిర్వాహకులు యలమంచిలి రవిశంకర్, యన్నేని నవీన్, ఆ సంస్థ సీఈవో చెర్రీ ఇళ్లలో ఆ సంస్థ కార్యాలయాల్లోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు మ్యాంగో మీడియా సంస్థ యజమానులు ఇల్లు, కార్యాలయాల్లో కూడా తనిఖీలు చేస్తున్నట్లు ఐటీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఆయా సంస్థలకు చెందిన వ్యాపార లావాదేవీలను పరిశీలించిన ఐటీ బృందాలు బ్యాంకుల లావాదేవీలను కూడా పరిశీలిస్తున్నారు.

**- మహా, హైదరాబాద్**

03



## మీ లెక్క ప్రకారమే 96 శాతం సక్సెస్

- మీరు ఫామ్ హౌజ్‌లో లబ్ధిదారులను ఎంపికచేశారు
- మేం ప్రజల్లో ఎంపిక చేస్తున్నాం
- బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క సెటైర్లు
- ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేస్తాం
- త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు
- సీతక్కతో మహా ప్రత్యేక ఇంటర్వ్యూ



**హైదరాబాద్, మహా:** గత పదేళ్ళ బీఆర్ఎస్ పాలనపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. బుధవారం మంత్రి సీతక్క.. మహా పత్రికతో ప్రత్యేకంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో 96 శాతం గ్రామాల్లో ప్రశాంతంగా సభలు జరిగాయన్నారు.

మిగతా 3లో

### గాంధీభవన్‌లో డిష్యూం డిష్యూం

**తన్నుకున్న కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ నేతలు**

బీఆర్ఎస్ నేతకు యూత్ కాంగ్రెస్ పదవి ఎలా ఇస్తారని ఆగ్రహం

03




## రూ. 45,500 కోట్ల పెట్టుబడులు

### దావోస్ వేదికపై కొత్త రికార్డు.. తెలంగాణకు భారీ ఒప్పందం

**వెల్లువలా రాష్ట్రానికి పెట్టుబడులు**

**మహా:** దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంత భారీ పెట్టుబడులను సమీకరించింది. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ సన్ పెట్రో కెమికల్స్ రాష్ట్రంలో రూ. 45,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంఓయూ) సంతకం చేసింది.

మిగతా 3లో

## బార్కోడ్ బ్యాచ్..!

### తెలుగు రాష్ట్రాల్లో రెచ్చిపోతున్న ముఠా.. ఆఫర్ల పేరుతో మోసగాళ్ల వల

**చైన్లపై ప్రశ్నిస్తే ప్రాణహానీ బెదిరింపులు.. యువతను టార్గెట్ చేస్తున్న ముఠా**




**ఖమ్మం, జనవరి 22 ,మహా:** తెలుగు రాష్ట్రాల్లో బార్కోడ్‌క్యూఆర్ కోడ్ క్రియేషన్ పేరుతో భారీ ఆఫర్లను వలగా వేసి యువతను మోసం చేస్తున్న ముఠా కార్యకలాపాలు వెలుగుచూశాయి. ఖమ్మం నగరానికి చెందిన 15 మంది యువకులు ఈ ముఠా చేతుల్లో పడిన తర్వాత దుర్భర పరిస్థితుల్లో బతుకు జీవుడా అంటున్నారు. తమ జీవితాలను పాడు చేసిన ముఠా చర్యలను ప్రశ్నించినప్పుడు, ముఠా సభ్యులు ప్రాణ హానీ బెదిరింపులతో భయపెట్టారు.

మిగతా 2లో



### మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

- 20 మంది ప్రయాణికులు మృతి!
- 40 మందికి పైగా గాయాలు

07

### రాజధానిలో రేషన్‌కార్డుల మంజూరులో జాప్యం


**ఫిబ్రవరి మొదటివారంలో పంపిణీ చేసే అవకాశం**

అర్హుల ఎంపికలో జాప్యంతోనే లేటు?



02

కార్టూ'నిజం'




కాంగ్రెస్ వేధింపులకు వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం - కేటీఆర్




## జాతీయ ఆరోగ్య మిషన్ మరో ఐదేళ్లు పొడిగింపు

- ముడి జనుము ఎంఎస్‌పీ 6 శాతం పెంపు
- ప్రధాని మోదీ సారథ్యంలో కేంద్ర కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

**ఢిల్లీ, మహా:** జాతీయ ఆరోగ్య మిషన్‌ను మరో ఐదేళ్లపాటు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈమేరకు ఆమోదం లభించింది. మరోవైపు ముడి జనపనార కనీస మద్దతు ధరను క్వింటాకు రూ. 315 మేర కేంద్ర మంత్రివర్గం పెంచింది. ఈ విషయాన్ని కేబినెట్ సమావేశం తర్వాత కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ వెల్లడించారు. జాతీయ ఆరోగ్య మిషన్ వల్ల గత పదేళ్లలో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ప్రయోజనం పొందారని పీయూశ్ గోయల్ అన్నారు. 20212022 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా దాదాపు 12 లక్షల మంది ఆరోగ్య కార్యకర్తలు ఎన్‌హెచ్ఎంలో చేరారని తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా కరోనా మహమ్మారిపై తిరుగులేని పోరాటం చేశామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (202526) కోసం ముడి జనపనారకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)ను 6 శాతం (రూ.315) మేర పెంచే ప్రతిపాదనను కేబినెట్ సమావేశంలో ఆమోదించినట్లు పీయూశ్ గోయల్ వెల్లడించారు. దీంతో ముడి జనపనారకు క్వింటా ధర రూ.5,650కు చేరుతుందన్నారు. 201415 ఆర్థిక సంవత్సరం నాటికి ముడి జనుము ధర క్వింటాలుకు రూ.2,400 మాత్రమే ఉండేదని మంత్రి పీయూష్ గోయల్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత పదేళ్లలో ముడి జనుము ధర దాదాపు 2.35 రెట్లు పెరిగిందన్నారు. తాజాగా ఎంఎస్‌పీ పెంపుతో దేశవ్యాప్తంగా ఎంతోమంది జనుము రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. జనుము రైతులకు ఉత్పత్తి వ్యయంపై సగటున 66.8 శాతం మేర లాభం వస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు.

## ఒకే వేదికపై ముగ్గురు సీఎంలు

**ఏపీ, మహా సీఎంలతో రేవంత్.. దావోస్‌లో మరో ఆసక్తికర పరిణామం**




**హైదరాబాద్, మహా:** దావోస్‌లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఒక వేదికను పంచుకున్నారు. దేశం ఒక యూనిట్ గా పెట్టుబడులు రాబట్టేలా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశం నిర్వహిస్తోంది. ఈ సమావేశంలో ఈ మూడు రాష్ట్రాల సీఎంలు పాల్గొని దేశ సమగ్రాభివృద్ధి, రాష్ట్రాల అభివృద్ధి, సంక్షేమంపై చర్చించారు. ఈ ముగ్గురిలో రేవంత్ రెడ్డి ఇండియా కూటమికి చెందిన సీఎం కాగా చంద్రబాబు నాయుడు, ఫడ్నవీస్ ఎన్డీయే కూటమికి చెందిన ముఖ్యమంత్రులు. పెట్టుబడుల వేటలో ఎవరికి వారు పోటీపడుతున్నారు. రెండు రోజుల క్రితం దావోస్ కు వెళ్లేందుకు బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు స్విట్జర్లాండ్ లోని జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో ఎదురుపడ్డారు. ఆ తర్వాత మర్యాదపూర్వకంగా మాట్లాడుకున్నారు. ఇపుడు కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ మీటింగ్ లో మరోసారి కలుసుకున్నారు.

## నల్గొండలో బీఆర్ఎస్ రైతు మహాధర్నా

**అనుమతించిన హైకోర్టు.. క్లాక్ టవర్ వద్ద మహా ధర్నా**

**28న నిర్వహించేందుకు బీఆర్ఎస్ నిర్ణయం**

**హైదరాబాద్, మహా :** నల్గొండ బీఆర్ఎస్ రైతు మహా ధర్నాకు తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. మహా ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఆదేశంతో ఈ నెల 28న నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు మహాధర్నా నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. మహా ధర్నాకు గతంలో పోలీసులు అనుమతులు ఇవ్వలేదు. దీంతో బీఆర్ఎస్ నేతలు మహాధర్నాకు అనుమతులు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం జనవరి 28న ఉదయం



11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మహాధర్నా కార్యక్రమానికి అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## రాజధానిలో రేషన్‌కార్డుల మంజూరులో జాప్యం

**ఫిబ్రవరి మొదటివారంలో పంపిణీ చేసే అవకాశం**

**అర్హుల ఎంపికలో జాప్యంతోనే లేటు?**



**హైదరాబాద్, మహా:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు జరుగుతున్నాయి. కానీ హైదరాబాద్లో మాత్రం ఇంకా సభలు జరగడం లేదు. నగరంలో రేషన్ కార్డుల మంజూరులో జాప్యం జరుగుతుంది. అన్ని జిల్లాల్లో మాదిరే గణతంత్ర దినోత్సవం రోజున నగరంలో రేషన్ కార్డులు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఇటీవల కులగణన సర్వేలో రేషన్ కార్డు కోసం అర్జీ పెట్టుకున్న 83 వేల మంది అర్హతల పరిశీలనను మంగళవారంతో పూర్తి చేసింది. అయితే ఇటీవలె ప్రజాభవన్కు, జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు సుమారు లక్షమంది కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. సర్వే పూర్తయినా ఆగని దరఖాస్తులు : దీంతో ముందు అనుకున్నట్లు జనవరి 26 న రేషన్ కార్డులు జారీ చేస్తే వారంతా అసంతృప్తి చెందుతారని ప్రభుత్వం ఆలోచనలు చేస్తుంది. కొంత ఆలస్యం చోటుచేసుకున్నప్పటికీ అందరికీ న్యాయం చేయాలని ఇటీవలే మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం స్పష్టం చేశారు. ప్రజాపాలన సభలు, మీసేవా కేంద్రాలకు అందిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొని అర్హులని గుర్తిస్తామని అన్నారు.

**రేషన్‌కార్డులు ఆలస్యం**

అర్హుల పరిశీలన మరో వారం కొనసాగుతుందని ఫిబ్రవరి మొదటి వారంలో వార్డు సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇటీవలె సామాజిక, ఆర్థిక సర్వే కులగణన పూర్తి చేసింది. అందులో భాగంగా 83 వేల కుటుంబాలు అర్జీ పెట్టుకున్నాయి. వారి అర్హతలను పరిశీలించగా 90 శాతం మంది అర్హులని తేలినట్లు అధికారులు తెలుపుతున్నారు.

**కొత్తగా దరఖాస్తులు**

గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల కోసం తుది కసరత్తు జరగనుంది. ఆ నాలుగు పథకాల అమలు ప్రక్రియలో ఈ నెల 24 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నారు. పంచాయతీల్లో గ్రామ సభలు, నగరాలు, పట్టణాల్లో వార్డు సభలు నిర్వహిస్తారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన దరఖాస్తులో పేర్కొన్న వారి నుంచి కుటుంబ సభ్యులు, ఆధార్, ఫోన్ నంబరు, కులం, చిరునామా వివరాలతో కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తారు.



## భారత్‌కు ట్రంప్ తొలి ప్రాధాన్యం

**మహా:** అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. వాషింగ్టన్ డీసీలో జరిగిన క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తన తొలి సమావేశంలో జైశంకర్‌తో భేటీ అయ్యారు. రూబియోతో పాటు యూఎస్ జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్‌తోనూ ఆయన ద్వైపాక్షిక చర్చలు కొనసాగించారు. ఈ సందర్భంగా భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు.. అందులో క్వాడ్ గ్లోబల్ శక్తిగా కొనసాగుతుందన్నారు. రూబియోతో పాటు ఆస్ట్రేలియాకు చెందిన పెన్నీ వాంగ్, జపాన్‌కు చెందిన తకేషి ఇవాయాతో కూడిన క్వాడ్ మంత్రులు పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడానికి అంగీకరించారని పేర్కొన్నారు. అలాగే, తన సహచరులతో స్వేచ్ఛా, సుసంపన్నమైన ఇండోపసిఫిక్‌ను నిర్ధారించడానికి "విభిన్న కొలతలు" గురించి చర్చించామన్నారు. ఇక, ట్రంప్ అధికారంలోకి వచ్చిన కొద్ది గంటల్లోనే క్వాడ్ ఎఫ్ఎంఎమ్ జరగడం గమనార్హం.. విదేశాంగ విధానంలో ఉన్న సభ్య దేశాలకు ఇచ్చిన ప్రాధాన్యత అని జైశంకర్ పేర్కొన్నారు

## ఫలించని పోలీసుల వేట

**బీహార్ పారిపోయిన కాల్పుల కేసు నిందితులు**

**రెండు రాష్ట్రాలను వడపోస్తున్న పోలీసులు**




**హైదరాబాద్, మహా :** అఫ్జల్‌గంజ్ కాల్పుల కేసులో నిందితుల కోసం పోలీసుల వేట కొనసాగుతోంది. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు కొంత కీలక పురోగతిని సాధించారు. నిందితులు ఎక్కడెక్కడకు వెళ్లారు అనే దానిపై పోలీసులు ఆరా తీశారు. పలు ప్రాంతాల్లో సీసీ ఫుటేజ్‌ల ఆధారంగా నిందితుల కదలికలను గుర్తించారు. తిరుమలగిరి నుంచి ఆటోలో షామీర్‌పేట్ వరకు వెళ్లిన దుండగులు షామీర్‌పేట్ నుంచి గజ్వేల్ వరకు షేరింగ్ ఆటోలో వెళ్లారు. గజ్వేల్ నుంచి ఆదిలాబాద్ వరకు లారీలో ప్రయాణించినట్లు పోలీసులు గుర్తించారు. ఆపై ఆదిలాబాద్ నుంచి మధ్యప్రదేశ్ మీదుగా బీహార్‌కు వెళ్లినట్లు అనుమానం వ్యక్తం చేశారు. అయితే దోపడీ, కాల్పులకు పాల్పడింది అమిత్, మనీష్‌లుగా ఇప్పటికే పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు బీదర్, హైదరాబాద్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. ఇప్పటికే బీహార్‌తో పాటు జార్ఖండ్‌కు చేరుకున్న హైదరాబాద్, బీదర్ పోలీసులు నిందితులను పట్టుకునేందుకు శ్రమిస్తున్నారు. ఇటీవల బీదర్, అఫ్జల్‌గంజ్‌లో కాల్పులు తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. కర్ణాటకలోని బీదర్‌లో ఏటీఎంలో నగదును జమచేస్తున్న సమయంలో సెక్యూరిటీ సిబ్బంది, బ్యాంకు సిబ్బందిపై బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. దాదాపు రూ.93 లక్షల నగదును తీసుకుని దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం నగదుతో హైదరాబాద్‌కు వచ్చిన దుండగులు ముందుగా బ్యాగులు, బట్టలను కొనుగోలు చేసి నిర్మానుష్య ప్రదేశంలో నగదును బ్యాగులోకి మార్చారు. అనంతరం అక్కడి నుంచి అఫ్జల్‌గంజ్‌కు చేరకుని ట్రావెల్స్ బస్సులో రాయ్‌పూర్ వెళ్లాలని టికెట్ తీసుకున్నారు. ఈ క్రమంలో ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేస్తున్న ట్రావెల్ ఏజెంట్ జహంగీర్ వీరిపై అనుమానంతో వీరి బ్యాగులను కూడా తనిఖీ చేయాలనుకున్నాడు. కానీ నిందితులు ట్రావెల్ ఏజెంట్‌పైనా కాల్పులు జరిపి అక్కడి నుంచి పరాయ్యారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ఎట్టకేలకు నిందితులను గుర్తించారు. బీహార్‌కు చెందిన అమిత్ ఈ దారుణానికి పాల్పడ్డాడని.. అతడిని మనీష్ సహకరించినట్లు గుర్తించారు. అప్పటి నుంచి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు నిందితులు. నిందితుల కోసం బీదర్, హైదరాబాద్ పోలీసులు సంయుక్తంగా వేట కొనసాగించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో నిందితులు తిరిగినట్లు సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు గుర్తించారు. అలాగే ఓ ఆటోలో సికింద్రాబాద్‌కు వెళ్లినట్లు గుర్తించిన పోలీసులు ఆటో డ్రైవర్‌ను పట్టుకుని సమాచారం సేకరించారు. వారిని సికింద్రాబాద్ వద్ద దింపేసినట్లు ఆటో డ్రైవర్ తెలిపారు. అయితే ఈ ఇద్దరు నిందితులను పట్టుకోవడం పోలీసులకు పెను సవాల్‌గా మారింది. వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ.. పోలీసుల నుంచి తప్పించుకుంటున్న నిందితులను ఎలాగైనా పట్టుకోవాలని రెండు రాష్ట్రాల పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఎలాగైన నిందితులను పట్టుకుని తీరుతామని పోలీసులు చెబుతున్నారు.

## దానం దడ దడ

- కూల్చివేతలపై ఎమ్మెల్యే ఆగ్రహం
- కూల్చివేతలు ఆపకపోతే శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని అల్టిమేటం



**హైదరాబాద్, మహా :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి హల్ చల్ చేశారు. బుధవారం ఉదయం చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తూ, ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బల్దియా, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ఖైరతాబాద్ షాదన్ కాలేజీ ఎదురుగా ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణల కూల్చివేతలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ అక్కడికి చేరుకున్నారు. వెంటనే కూల్చివేతలు ఆపాలని అధికారులను ఆదేశించారు. నేను స్థానిక ఎమ్మెల్యేను నా దృష్టికి తీసుకురాకుండానే ఎలా కూల్చివేస్తారంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం జీవనం సాగిస్తున్న పేదవారిపై దౌర్జన్యం చేయడం ఏంటని మండిపడ్డారు. ప్రస్తుతం సీఎం విదేశీ పర్యటనలో ఉన్నారని, ఆయన దావోస్ నుంచి వచ్చే వరకూ కూల్చివేతలు ఆపాలన్నారు. నేను చెపుతున్నా వినండి, అలా కాకుండా కూల్చివేతలు కొనసాగిస్తే ఇక్కడే బైఠాయించి ఆందోళన చేస్తానంటూ అధికారులను హెచ్చరించారు. తర్వాత శాంతి భద్రతల సమస్య తలెత్తే ప్రమాదం ఉందని, జరిగే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, గతంలో దానం నాగేందర్ హైడ్రా కూల్చివేతపైనా ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. హైడ్రా కూల్చివేతలు సరికాదన్నారు


## రాజకీయ నాయకుల ఫోటోలతో మోసాలు

**ఐఏఎస్‌నే బురిడీ కొట్టించాడు**

**సీఎంవోలో లాబీయింగ్‌తో కోట్లు కొట్టేశాడు**

**ఈ కేటుగాడు మహా ముదురు..అరెస్టు చేసిన తెలంగాణ పోలీసులు**

**పీడీ యాక్ట్ అమలు సాధ్యాసాధ్యాలపై పరిశీలిస్తున్న హోం శాఖ**



**హైదరాబాద్, మహా :** దేశవ్యాప్తంగా మోసాలకు పాల్పడుతున్న ఓ నేరగాడిని రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఐఏఎస్‌కు బురిడీ కొట్టించటమే కాకుండా సీఎంవోల లాబీయింగ్ చేసి కోట్లు కొట్టేసిన కేటుగాడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి ఖరీదైన బెంజి కారు, దాడులకు ఉపయోగిస్తున్న ఇనుప రాడ్డు, బ్యాటు, హాకీ స్టిక్ వంటి వాటిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌కు చెందిన సయ్యద్ బుర్హానుద్దీన్ అనే వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. పొలిటికల్‌గా తనకు తెలిసిన వారి సాయంతో ప్రధాని మోదీ, రాహుల్‌గాంధీతోపాటు వివిధ రాష్ట్రాల సీఎంలు, మంత్రులు, ప్రముఖులతో ఫొటోలు దిగుతుంటాడు. అలా దిగిన ఫొటోలను తన నేరాలకు వినియోగించుకుంటాడు. రాజకీయ ప్రముఖులంతా తనకు బాగా పరిచయస్థులని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను నమ్మించి మోసాలకు పాల్పడుతాడు. 2016లో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ ఐఏఎస్ అధికారికి ఇలాగే బురిడీ కొచ్చించాడు. సదరు అధికారిపై సీబీఐ కేసు ఉండగా తనకు పీఎంవోలో పరిచయాలున్నాయని, కేసు నుంచి తప్పిస్తానని నమ్మించి రూ.1.5 కోట్లు వసూలు చేసి పత్తా లేకుండా పోయాడు. ఈ మోసం గురించి తెలుసుకున్న సీబీఐ బుర్హానుద్దీన్‌పై అప్పట్లోనే కేసు పెట్టింది. ఆ తర్వాత ఝార్ఖండ్ సీఎంవోకు వెళ్లాడు. రాహుల్‌గాంధీ వ్యక్తిగత సహాయకుడినంటూ అక్కడి అధికారులను, రాజకీయ నాయకులను నమ్మించాడు. మైనింగ్ కాంట్రాక్టులు ఇప్పిస్తానంటూ వారి వద్ద నుంచి రూ.కోట్లు కొల్లగొట్టి పరారయ్యాడు. రంగంలోకి దిగిన ఝార్ఖండ్ పోలీసులు బుర్హానుద్దీన్‌ను అరెస్టు చేశారు. అయినా తీరు మార్చుకోని బుర్హానుద్దీన్ హైదరాబాద్ నగరానికి చెందిన ఓ వ్యాపారిని కూడా మోసం చేశాడు. ఈడీ కేసు నుంచి తప్పిస్తానని చెప్పి రూ.3 కోట్లు వసూలు చేశాడు. ఇలా పలు ప్రాంతాల్లో మోసాలకు పాల్పడిన కేటుగాడిపై లెక్కకు మించి కేసులు ఉన్నాయి. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే 8 కేసులు, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 4 కేసులు బుక్కయ్యాయి.

బుర్హానుద్దీన్ హైదరాబాద్ నగర శివారు ప్రాంతాలలోనూ భూకబ్జాలు చేసేవాడు. ఇలా ఓ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించి పోలీసులకు చిక్కాడు. మొయినాబాద్ మండలం తొలకట్టలో 6 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించాడు. మరో ఐదుగురు వ్యక్తులతో కలిసి భూ యజమాని మహ్మద్‌బేగ్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డాడు. హాకీ స్టిక్స్‌తో విచక్షణారహితంగా కొట్టాడు. ఈ ఘటన 2023లో చోటు చేసుకోగా మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి నుంచి పరారీలో ఉన్న బుర్హానుద్దీన్ చివరకు పోలీసులకు చిక్కాడు. అతడిపై రౌడీషీట్, పీడీ యాక్ట్ ప్రయోగించడానికి ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని పోలీసులు తెలిపారు.

## బార్కోడ్ బ్యాచ్..!

**తెలుగు రాష్ట్రాల్లో రెచ్చిపోతున్న ముఠా.. ఆఫర్ల పేరుతో మోసగాళ్ల వల**

**చైన్లపై ప్రశ్నిస్తే ప్రాణహానీ బెదిరింపులు.. యువతను టార్గెట్ చేస్తున్న ముఠా**

(మొదటిపేజీ తరువాయి)

బార్కోడ్ మరియు క్యూఆర్ కోడ్ క్రియేషన్ ద్వారా పెద్ద మొత్తంలో డబ్బు సంపాదన చేయవచ్చని నమ్మబలికి, యువతను ఈ ముఠా తమ వలలోకి దించారు. మొదట చిన్న మొత్తంలో పెట్టుబడిగా ప్రారంభించి, ఆ తర్వాత మరిన్ని సభ్యులను చేర్చాలని ఒత్తిడి చేయడం వారి వ్యూహం. చైన్ లింక్ విధానం అనుసరిస్తూ మరిన్ని సభ్యులను చేర్చకపోతే, ఇప్పటికే పెట్టుబడి చేసిన మొత్తాన్ని కోల్పోయే పరిస్థితి కల్పించారు.

**చైన్లపై ప్రశ్నిస్తే ప్రాణహానీ బెదిరింపులు.**

ఈ మోసాలపై ప్రశ్నించిన ఖమ్మం యువతిని రౌడీ షీటర్లు తీవ్రంగా బెదిరించారు. "గొంతు కోస్తాం, గ్యాస్ సిలిండర్‌తో పేల్చేస్తాం" అంటూ ఆమెను భయపెట్టే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ, ధైర్యం కోల్పోని ఆ యువతి తన సెల్‌ఫోన్‌లో బెదిరింపులను రికార్డ్ చేసి ఖమ్మం పోలీస్ కమిషనర్‌కు పంపడం ద్వారా వారి నిజ స్వరూపాన్ని వెలికితీశారు. తమ జీవితాలు నాశనం చేసిన ముఠా వ్యతిరేకంగా బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.3 వేల నుండి రూ.70 వేల వరకు వసూలు చేసిన దుండగులు, వారి కుటుంబాలను కూడా బెదిరించారని వారు తెలిపారు. "మేము వారి మాటలపై నమ్మకం ఉంచి, తగిన అవకాశం వస్తుందని భావించి, పెట్టుబడులు పెట్టాం. కానీ చివరికి మోసపోయాం" అంటూ బాధితులు తమ బాధను వెల్లడించారు.

ఈ సంఘటనలపై ఖమ్మం పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ముఠా సభ్యుల వివరాలను సేకరించి, వారి అరెస్టుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. "ప్రజల భద్రతే మా ప్రధాన ధ్యేయం. ఇలాంటి మోసాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని పోలీస్ అధికారి స్పష్టం చేశారు.




ఇతర ప్రాంతాల్లో ముఠా కార్యకలాపాలు తెలుగు రాష్ట్రాలె కాకుండా, పక్క రాష్ట్రాల్లో కూడా ఈ ముఠా తమ వలపై విస్తరించిందని సమాచారం అందుతోంది. సోషల్ మీడియాలో ప్రచారం ద్వారా యువతను ఆకర్షించి, ఆఫర్ల పేరుతో మోసం చేయడమే ఈ ముఠా ప్రధాన వ్యూహం. ఈ సంఘటన యువతకు గట్టి హెచ్చరిక. ఆఫర్ల పేరుతో వచ్చే ఎటువంటి స్కీమ్స్‌పైనా పూర్తిగా వెతికి తెలుసుకోకుండా నమ్మడం ప్రమాదకరమని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చైన్ లింక్ విధానం ఆధారంగా నడిచే వ్యాపారాలను అర్థం చేసుకోవాలి. ప్రభుత్వం ఇలాంటి మోసాలను అరికట్టడంలో చురుకుగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. పౌరుల భద్రత కోసం కఠిన చట్టాలను అమలు చేసి, బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మోసగాళ్ల చిట్టచివరి ముఠా ఇదే కాకపోవచ్చు. కానీ ఈ సంఘటన సమాజానికి కీలక సందేశాన్ని అందిస్తోంది: జాగ్రత్త వహించండి, ప్రతి ఆఫర్‌ను అనుమానంతో పరిశీలించండి, మీ భవిష్యత్‌ను కాపాడుకోండి.

## ఆటో డ్రైవరన్నా థ్యాంక్స్..

- సైఫ్ ను ఆసుపత్రికి తరలించిన భజన్ సింగ్
- నెట్టింటా ఫొటో వైరల్
- ప్రశంసిస్తున్న నెటిజన్స్

**ముంబై:** దుండగుడి దాడిలో తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న ప్రముఖ బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ డిశ్చార్జ్ అయ్యారు. అయితే, అంతకంటే ముందు ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రాణాను ఆసుపత్రిలో కలిశారు. తాను ఆసుపత్రికి వెళ్లేందుకు సాయం చేసినందుకు భజన్ సింగ్ సైఫ్ థ్యాంక్స్ చెప్పారు. ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ విషయం తెలిసి నెటిజన్స్ సైఫ్‌ను అభినందిస్తున్నారు. సాయం చేసిన ఆటో డ్రైవర్ ను గుర్తుపెట్టుకుని అతడికి ధన్యవాదాలు తెలపడాన్ని హర్షిస్తున్నారు. అదేవిధంగా సైఫ్ తల్లి షర్మిలా ఠాగూర్ కూడా భజన్ సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉంటే.. ముంబైలోని బాంద్రాలో ఉన్న సైఫ్ నివాసంలో ఈ నెల 16 తెల్లవారుజామున దాడి గురయ్యారు. సైఫ్, అతడి కుటుంబ సభ్యులు నిద్రలో ఉండగా తెల్లవారుజాము 2.30 గంటలకు దుండగుడు సైఫ్ చిన్న కుమారుడు జేహ్ గదిలోకి చొరబడ్డాడు. దుండగుడిని చూసిన కేర్ టేకర్ పెద్దగా కేకలు వేశాడు. ఆ కేకలు విన్న సైఫ్ వెంటనే లేచి అక్కడికి చేరుకున్నాడు. ఆ సమయంలో దుండగుడు, సైఫ్ మధ్య పెనుగులాట జరిగింది. ఈ క్రమంలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆరు చోట్ల కత్తితో దుండగుడు పొడిచాడు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం సైఫ్ డిశ్చార్జ్ అయిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఘటనపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## వర్మతో విభేదాలు

**మహా:** ఆర్జీవీకి, మీకు మధ్య విభేదాలు వచ్చాయా? అనే ప్రశ్నకు సమాధానంగా... అలాంటిదేమీ లేదని ఊర్మిళ అన్నారు. తామిద్దరం మళ్లీ కలిసి పని చేయకపోవడానికి ప్రత్యేక కారణం అంటూ ఏమీ లేదని తెలిపారు. వర్మ తెరకెక్కించిన 'కంపెనీ', 'రామ్ గోపాల్ వర్మకీ ఆగ్' చిత్రాల్లో ప్రత్యేక గీతాల్లో నటించానని చెప్పారు. వర్మ ఒక గొప్ప డైరెక్టర్ అని... ఆయన చిత్రాల్లో నటించినందుకు గర్వపడుతున్నానని అన్నారు. మరోసారి అవకాశం వస్తే వర్మ, మనోజ్ బాజ్ పాయ్ తో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నానని తెలిపారు.

# ఫైన్ కట్టు పుష్పా

## పుష్పా నిర్మాతలకు రూ.150 కోట్ల ఫైన్?

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ నగరంలో సినీ ప్రముఖుల ఇళ్లలో రెండో రోజు ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. మంగళవారం తెల్లవారు జామున ఏకకాలంలో 55 ఐటీ బృందాలతో మొదలైన ఈ తనిఖీలు బుధవారం కూడా కొనసాగుతున్నట్లు ఐటీ వర్గాలు వెల్లడించాయి. 'సంక్రాంతికి వస్తున్నాం', 'గేమ్ ఛేంజర్' చిత్రాల నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేస్తున్నారు. ఐటీ సోదాలపై నిర్మాత దిల్‌రాజు స్పందించారు. ఐటీ సోదాలు తన ఒక్కడిపై జరగడం లేదని, ఇండస్ట్రీపై మొత్తం జరుగుతున్నాయని అన్నారు. అదేవిధంగా పుష్ప 2 సినిమా నిర్మించిన మైత్రీ మూవీస్ నిర్వాహకులు యలమంచిలి రవిశంకర్, యన్నేని నవీన్, ఆ సంస్థ సీఈవో చెర్రి ఇళ్లలో ఆ సంస్థ కార్యాలయాల్లోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు మ్యాంగో మీడియా సంస్థ యజమానులు ఇల్లు, కార్యాలయాల్లో కూడా తనిఖీలు చేస్తున్నట్లు ఐటీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఆయా సంస్థలకు చెందిన వ్యాపార లావాదేవీలను పరిశీలించిన ఐటీ బృందాలు బ్యాంకుల లావాదేవీలను కూడా పరిశీలిస్తున్నారు.

### ప్రాథమిక ఆధారాలతో కేసులు నమోదు

మరోవైపు ఆయా సంస్థలకు చెందిన బ్యాంకు లాకర్లను కూడా తెరిపించి అందులో ఏమున్నాయో పరిశీలిస్తున్నారు. మంగళవారం దిల్ రాజ్ భార్యను బ్యాంకుకు తీసుకెళ్లి లాకర్లు తెరిపించి పరిశీలించారు. సినిమాల్లో భారీగా పెట్టుబడులు పెట్టడం, వాటికి రిటర్న్‌లు కూడా ఆశించిన స్థాయిలో వస్తుండడంతో ఆ స్థాయిలో ఐటీ చెల్లింపులు లేవని భావించి ప్రాథమిక ఆధారాలతో కేసులు నమోదు చేసిన తర్వాతే సోదాలు మొదలు పెట్టినట్లు ఐటీ వర్గాలు పేర్కొన్నాయి. బుధవారం సాయంత్రానికి కొన్ని చోట్ల ఐటీ సోదాలు ముగిసే అవకాశం ఉందని ఐటీ అధికారులు తెలిపారు. ఒకసారి సోదాలు మొదలైతే పూర్తియ్యే వరకు అక్కడ నుంచి ఐటీ బృందాలు కదలవు. అందుకే మంగళవారం నుంచి తనిఖీలు కొనసాగుతున్నాయి.

### పుష్పాకు ఫైన్?

**మరోవైపు పుష్ప నిర్మాతల వద్ద రూ.500కోట్లకు సంబంధించి లెక్కలు లేవని, రూ.150కోట్ల ఫైన్ ఐటీ అధికారులు విధించారన్న చర్చ జరుగుతోంది. బుధవారం పుష్ప దర్శకుడు సుకుమార్ ఇంట్లో ఐటీ అధికారులు తనిఖీలు చేయగా, అల్లు అర్జున్ రెమ్యునరేషన్ కు సంబంధించి కూడా సోదాలు జరిపే అవకాశాలున్నాయి. ఇలా పుష్ప కష్టాలు మొత్తం సినిమాటీమ్ అందరినీ ఒకరేంజ్ లో ఆడుకుంటున్నాయి.**



## మీ లెక్క ప్రకారమే 96 శాతం సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్ళ తర్వాత తొలిసారి గ్రామసభలు జరిగినందుకు ప్రజలు సంతోషిస్తున్నారని తెలిపారు. పథకాలకు అర్హులైన వారిని గ్రామసభల్లోనే గుర్తిస్తున్నామని, గతంలో మాత్రం ఎమ్మెల్యేలు ఫాంహౌసులో కూర్చొని పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసేవారని ఎద్దేవా చేశారు. గతంలో ఎమ్మెల్యేలు ఎవరి పేర్లు చెబితే వారికి మాత్రమే పథకాలు అందాయని, ప్రజాప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మంగళవారం ఒక్కరోజే రాష్ట్రంలో 3,410 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయని.. మిగతా గ్రామాల్లో నేడు జరుగుతున్నాయని తెలియజేశారు. అర్హులుగా ఉండి కూడా ఏవైనా పథకాలు అందకపోతే ఈ సభల్లో అధికారులకు, నాయకులకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని మంత్రి స్పష్టం చేశారు. పదేళ్ల తర్వాత గ్రామ సభలు కాబట్టి ప్రజలు సంతోషంగా ఉన్నారని, గ్రామ సభల్లోనే అర్హులని గుర్తిస్తున్నామన్నారు. గతంలో ఎమ్మెల్యేలు చెప్పిన వాళ్ళకే పథకాలు వచ్చేవని విమర్శించారు. ఫామ్ హౌస్‌లో, ఎమ్మెల్యేలు ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేశారని, కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామ సభల్లోనే ప్రజల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలని టీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఓట్లప్పుడే పథకాలు అరకొరగా ఇచ్చేవారన్నారు. కానీ ప్రజా అవసరాలు, ఆర్థిక వనరులను బట్టి పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. అందుకే ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ గొడవలు చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి కొందరు ఆర్థిక సామాజిక రాజకీయ కుల సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొనలేదని, ఇప్పుడు వాళ్ళకి పథకాలు రావనే ఆందోళన ఉందన్నారు. ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్నామని స్పష్టం చేశారు.

**బీఆర్ఎస్ వల్లే సమస్యలు**

గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. బీఆర్ఎస్ చేత కానితనం వల్లే సమస్యలు వస్తున్నాయన్నారు. పది సంవత్సరాల్లో అన్నీ సాఫీగా చేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు అని ప్రశ్నించారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు ఇచ్చారు, కానీ రెక్కల కష్టాన్ని నమ్ముకున్న కూలీలకు ఎలాంటి సహాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు ఇస్తామని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ హయాంలో అద్భుతాలు ఏమి జరగలేదన్నారు. బెలూన్ లాగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఒకే సారి అమాంతంపైకి రాలేదన్నారు. టీఆర్ఎస్ పాలనకు ముందు కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసి , ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ బాటలు వేసిందని చెప్పుకొచ్చారు. మంచిని తమ ఖాతాల్లో, చెడును మంది ఖాతాల్లో వేయడం టీఆర్ఎస్‌కు అలవాటు అంటూ మంత్రి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

**త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు**


సీఎం వచ్చాక బీసీ కమిషన్ రిపోర్ట్ ఆమోదం అవుతుందని, రిపోర్ట్ దాదాపుగా పూర్తి అయిందని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు త్వరగా నిర్వహిస్తామన్నారు. కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని తెలిపారు. స్కీమ్‌లకు అప్లికేషన్లు నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. పాలన చేత గాదు అని తమ మీద విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పాలించ లేదా అని ప్రశ్నించారు. పదవులు మీద ఉన్న ఆకాంక్ష ప్రజల మీద బీఆర్ఎస్‌కు లేదన్నారు. కేటీఆర్ అందరికీ రైతు బంధు ఇవ్వాలని అంటున్నారని, 500 ఎకరాలు ఉన్నోళ్లకు రైతుబంధు ఇవొద్దని తమ ప్రభుత్వం అనుకుంటుందన్నారు. గ్రామ సభలో ప్రదర్శించే జాబితా మీద ప్రజల అభిప్రాయాలు తీసుకుని లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. నిజమైన పేద వారికి పథకాలు అందాలని, అర్హులలో పార్టీలు చూడటం లేదన్నారు. చాలా కాలం నుంచి రేషన్ కార్డులు లేవని, అందుకే ప్రజల్లో కొంత ఆందోళన కనిపిస్తోందని అన్నారు. అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని.. అర్హులందరికీ అందే వరకు కొనసాగుతూనే ఉంటాయని మంత్రి సీతక్క మరోసారి స్పష్టం చేశారు.



## ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి


**మహిళలకు సత్వర సేవలందించాలి.. రాష్ట్ర మంత్రి సీతక్క.. టీజీఓ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ**

**హైదరాబాద్, మహా:** ప్రభుత్వం, ఉద్యోగులు వేరు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, న్యాయబద్ధంగా రావాల్సిన అన్ని సదుపాయాలను కల్పిస్తామంటూ మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు. బుధవారం సచివాలయంలో తన చాంబర్‌లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా పాలన లక్ష్యాలను ప్రజలకు చేరవేయాల్సింది ప్రభుత్వ ఉద్యోగులేనని, ఉద్యోగాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని వారికి సూచించారు. అందరూ బాగా పనిచేయాలని, మహిళలకు సత్వర సేవలందించేందుకు అధికారులు ముందుండాలన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఉద్యోగులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అకేశ్వరరావు, సెక్రటరీ షబానా, ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్యోత్స్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.



**అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు**

## సన్న బియ్యం ఇవ్వబోతున్నాం



**మహా:** కొత్త రేషన్ కార్డుల జారీపై మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులతో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలలో గ్రామ సభలు, రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ కార్డుల ప్రక్రియ అర్హులైన వారందరికీ అందజేస్తామన్నారు. 'రేషన్ కార్డులు దరఖాస్తుల స్వీకరణ నిరంతరం కొనసాగుతుంది. సోసియా ఎకనమిక్ సర్వే, ప్రజా పాలన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వ కార్యాలయాలలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా రేషన్ కార్డులను గుర్తించడం జరిగింది. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని, సాచురేషన్ మోడ్ లో కార్డుల పంపిణీ చేయాలని నిర్ణయించింది. గతంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డులకు దొడ్డు బియ్యం ఇచ్చేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యం ఇవ్వబోతుంది. జనవరి 26న రాష్ట్రంలో కొత్త కార్డుల పంపిణీ ప్రారంభం అవుతుంది. ఇది అందరికీ కార్డులు అందే వరకు కొనసాగుతుంది. గత ప్రభుత్వం రేషన్ బియ్యానికి ఏటా రూ. 7 వేల కోట్ల వ్యయం చేసేవాళ్ళు, కానీ వాళ్ళు ఇచ్చిన దొడ్డు బియ్యం ఎవరు తినకపోయేవారు. కార్డుల నుంచి వచ్చిన బియ్యాన్ని లబ్ధిదారులు బయట అమ్ముకునేవారు. కానీ, మనం ఇచ్చే బియ్యం ప్రతి ఒక్కరు తినే విధంగా ఉన్నాయి. మంచి బియ్యం ఇస్తున్నాం.. ఇది చాలా గొప్ప ముందడుగు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన గొప్ప ఆలోచన అందరూ అభినందించాలి. రేషన్ కార్డులు ఇప్పుడు రానివారెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అర్హులైన వారికి అందరికి అందజేస్తాం. గ్రామాలలో తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎప్పటికప్పుడు అబద్ధాలను తిప్పికొట్టి ప్రజలకు సరైన సమాచారం అందించాలి. ప్రజలకు అర్హులకు కార్డులు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులుగా మనం తీసుకోవాలి' అని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కాన్ఫరెన్స్ లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సులో పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం తిరుగు ప్రయాణంలో ల్యాప్ టాప్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని పలు సలహాలు, సూచనలు చేశారు.



**గాంధీభవన్‌లో**

## డిష్యుం డిష్యుం

**తన్నుకున్న కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ నేతలు**

బీఆర్ఎస్ నేతకు యూత్ కాంగ్రెస్ పదవి ఎలా ఇస్తారని ఆగ్రహం

**హైదరాబాద్, మహా:** గాంధీభవన్‌లో మళ్ళీ ఖమ్మం నేతలు పాతరోజులు గుర్తుచేశారు. పార్టీ కార్యాలయం సాక్షిగా యూత్ కాంగ్రెస్ నేతలు తన్నుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షపదవిపై గత కొంత కాలంగా వివాదం నెలకొన్న నేపథ్యంలో దీనిపై రెండువర్గాలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నాయి. బిఆర్ఎస్ నుండి వచ్చిన మంత్రి పొంగులేటి అనుచరుడికి పదవి దక్కడంతో అప్పటి నుండి రకరకాల ఫిర్యాదులతో పాటు బహిరంగవిమర్శలు చేసుకుంటున్నారు. బుధవారం పార్టీలో పదవుల కోసం యూత్ కాంగ్రెస్ నేతలమధ్య మొదలైన గొడవ.. చిలికి చిలికి చివరకు పెద్ద గొడవకు దారి తీసింది. బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పదవులు ఇస్తున్నారంటూ కొత్తగూడెం నేతలు ఆందోళనకు దిగటంతో ఘర్షణ మొదలైంది. మాటా మాటా పెరిగి.. ఇరు వర్గాల నేతలు పరస్పర దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో పలువురు నేతలకు గాయాలు అయినట్టు సమాచారం. పార్టీ కోసం ఎప్పటి నుంచో పని చేస్తున్న తమకు పార్టీలో విలువ ఇవ్వడం లేదని పలువురు నేతలు వాపోయారు. కాగా ఈ దాడులపై పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

## కూల్చివేతలను అడ్డుకున్న ఎమ్మెల్యే దానం

**హైదరాబాద్ సిటీ, మహా:** సిటీలోని ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఆక్రమణల కూల్చివేతలను స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అడ్డుకున్నారు. బల్దియా, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ఖైరతాబాద్‌లోని షాదాన్ కాలేజీ ఎదురుగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణల కూల్చివేతలు చేపట్టారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే దానం నాగేందర్ అక్కడకు చేరుకున్నారు. కూల్చివేతలను వెంటనే ఆపాలని అధికారులను కోరారు. తాను స్థానిక ఎమ్మెల్యేనని, తనకు సమాచారం ఇవ్వకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని అధికారులను ప్రశ్నించారు. పొట్టకూటి కోసం జీవనం సాగిస్తున్న పేదవారిపై దౌర్జన్యం ఏమిటని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో ఉన్నారని, ఆయన వచ్చే వరకు కూల్చివేతలు ఆపాలన్నారు. కూల్చివేతలు ఆపకుంటే మాత్రం ఆందోళన చేస్తానని హెచ్చరించారు.



## రూ.45,500 కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)



నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది. ఈ మూడు ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3400 మెగావాట్లు. వీటికి 5440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభించనున్నాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే కావటం విశేషం. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు. పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఇన్వెస్టిమెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో ఎంఓయూపై సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించే తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ఒప్పందం మైలు రాయిగా నిలుస్తుందన్నారు. భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చిన సన్ పెట్రో కెమికల్స్ ప్రతినిధులను అభినందించారు. ఈ ఒక్క ఒప్పందంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గత ఏడాది దావోస్ లో సాధించిన రూ. 40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును సమం చేసిందని అన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. హరిత ఇంధన ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. సన్ పెట్రో కెమికల్స్ భాగస్వామ్యంతో భవిష్యత్తులో డిమాండ్ కు అనుగుణంగా ఇంధన వనరులు సమకూరుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలతోపాటు నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతాయని అన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం జరిపిన సంప్రదింపులు, చర్చలు ఫలించాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఇంత భారీ పెట్టుబడుల ఒప్పందం సాధించటం ఆనందంగా ఉందన్నారు. తాము చేపట్టబోయే ప్రాజెక్టు తెలంగాణలోనే కాకుండా దేశంలోనే అత్యంత ప్రభావవంతంగా ఉంటుందని సన్ పెట్రో కెమికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ సాంఘ్వీ ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ పెట్టుబడుల గమ్య స్థానంగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం గర్వంగా ఉందన్నారు.

**మరో ఒప్పందం...**

అదేవిధంగా రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ స్థాపించనున్నట్లు జేఎస్ డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. అమెరికాకు చెందిన డిఫెన్స్ టెక్నాలజీ సంస్థ అనుబంధంతో ఈ యూనిట్ నెలకొల్పనుంది. దాదాపు రూ. 800 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనికి సంబంధించి దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో జేఎస్ డబ్ల్యూ డిఫెన్స్ అనుబంధ సంస్థ అయిన జేఎస్ డబ్ల్యూ యూఏవీ లిమిటెడ్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో దాదాపు 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతోపాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. ఐటీ, ఫార్మాతోపాటు అన్ని రంగాల పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని, ఈ ఒప్పందంతో రక్షణ రంగంలో కీలక ఆవిష్కరణలతో పాటు డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం రక్షణ రంగంలో సరికొత్త ట్రెండ్ సృష్టిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

## 54 మంది మంత్రులతో కలసి పుణ్యా స్నానం చేసిన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్

**మహా కుంభమేళాలో మహా స్నానం**

**మహా:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య సహా 54 మంది రాష్ట్ర మంత్రులు మహా కుంభమేళా నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద నేడు పుణ్యస్నానాలు ఆచరించారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచవ్యాప్తంగా భక్తకోటి తరలి వస్తోంది. 45 రోజుల పాటు జరగనున్న ఈ కుంభ మేళాలో ప్రతిరోజు కోటి మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మంత్రులతో కలిసి సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఈరోజు పుణ్యస్నానాలు ఆచరించారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక హారతి ఇచ్చారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26న ముగియనుంది.



EDITORIAL సంపాదకీయం

# జన సేనకు గుర్తింపు

ఇది సాధారణం కాదు అసాధరణం. సింగిల్ రన్ తీయలేరనుకున్న అవహేళనల నడుమ సెంచరీ కొట్టి మ్యాచ్ గెలిపించడంతో పాటు ఆయన లేకుండా ఏ మ్యాచ్ గెలవదు. ఆయన లేకుండా అసలు ఆటే ఉండదు.. అనే పరిస్థితి ఎవరైనా క్రియేట్ చేయగలిగిన ఒకే ఒక్క పార్టీ జనసేన. ఒకే ఒక్క నాయకుడు పవన్ కల్యాణ్. రాజకీయ పార్టీలో జనసేన రూటే సపరేట్. ఇలాంటి ట్రాక్ రికార్డు మరే పార్టీకి లేదు. ఇలాంటి కార్యాచరణ మరే పార్టీకి లేదు. ఇలాంటి నమ్మకం కూడా ఏ నాయకుడిపై.. ఏ క్యాడర్ కు ఉండదు. అదే జన సేనానికి, జనసైనికులకు ఉన్న బంధం. ఒకేసారి కుంభస్థలాన్ని కొట్టి అవమానించిన నోర్లన్నీ మూయించారు జనసేనాని. జనసేనకు ఇపుడు ఎదురులేదు. భారతదేశంలోనే.. జనసేన స్థాయి విజయాన్ని మరే పార్టీ అందుకోలేదు. పవన్ ఓ విలక్షణ నాయకుడు. ఆయన ఓర్పు, ఆయన పట్టుదల జనసేన పార్టీని ఆయన చెప్పినట్లే పాతికేళ్ళ రాజకీయప్రస్థానం పక్కాగా చేస్తున్నాయి. జనసేన పార్టీకి గుర్తింపు లేదని ఆ పార్టీ గాజు గ్లాసు గుర్తు శాశ్వతం కాదని ఎగతాళి చేసిన నేతలు ఇప్పుడు అజ్ఞాతంలో ఉన్నారు. కానీ ఆ గాజు గ్లాస్ గుర్తు సగర్వంగా శాశ్వత గుర్తుగా జనసేన ఖాతాలో చేరింది. ఇపుడు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు దక్కింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో జనసేనను చేరుస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. అలాగే ఈసీ జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. ఆంధ్రప్రదేశ్‌లో 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీచేసిన 21 అసెంబ్లీ స్థానాలు, 2 లోక్‌సభ స్థానాల్లో ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో గుర్తింపు పొందిన పార్టీగా జనసేన పార్టీ నిలిచింది.. అలాగే గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకున్నట్లు జనసేన ఒక ప్రకటనలో తెలియజేసింది. కేంద్రం ఎన్నికల సంఘం నిర్ణయంపై జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాదు సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించి వందశాతం విజయం నమోదు చేసింది జనసేన పార్టీ.

సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆశయంతో మార్చ్ 14, 2014 న జనసేన పార్టీ స్థాపించిన పవన్ కళ్యాణ్ సంకల్పం, దశాబ్ద కాల అలుపెరగని పోరాటం, లక్షలాది మంది జనసైనికుల శ్రమకు ఫలితంగా, వంద శాతం స్ట్రైక్ రేట్ తో చారిత్రక విజయంతో రాజకీయ చరిత్రలో పెను సంచలనం సృష్టించిన జనసేన పార్టీ.. నేడు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీగా నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన శుభ సందర్భంలో, ప్రతీ జనసైనికుడికి, వీరమహిళకు, నాయకులకు హృదయపూర్వక అభినందనలు.దశాబ్ద కాల జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పోరాటానికి, గడచిన ఎన్నికల్లో సాధించిన చారిత్రక విజయంతో చరిత్ర సృష్టించిన జనసేన పార్టీని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీగా గాజు గ్లాస్ గుర్తును శాశ్వత చిహ్నంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ఎన్నికల సంఘం' అంటూ జనసేన పార్టీ ట్వీట్ చేసింది. మొత్తం మీద జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించింది. జనసేన పార్టీకి 2013లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే శాసనసభకు జరిగిన ఎన్నికల్లో పోలైన ఓట్లలో కనీసం ఆరు శాతం తెచ్చుకోవాలి. అలాగే రెండు అసెంబ్లీ సీట్లను గెలవాలి. 2019లో జనసేనకు ఆరు శాతం ఓట్లు కంటే కొద్ది ఓట్లు తక్కువ వచ్చాయి. అసెంబ్లీ స్థానం కూడా ఒకటే వచ్చింది. కనీసం ఒక లోక్‌సభ స్థానం గెలిచినట్లయినా గుర్తింపు దక్కి ఉండేది. ఏ సీట్లు సాధించకపోయినా ఎనిమిది శాతం ఓట్లు వచ్చినా ఈసీ గుర్తింపు వచ్చి ఉండేది. కానీ అవేమీ అప్పటి ఎన్నికల్లో రాలేదు. కొద్దిలో మిస్ అయింది. ఈ సారి ఎన్నికల్లో 21 చోట్ల పోటీ చేసి మొత్తం గెలిచారు. ఓటు బ్యాంక్ కూడా ఎనిమిది శాతం దాటిపోయింది. గుర్తింపు లేనందున జనసేన గుర్తు గాజు గ్లాస్ పై రకరకాల వివాదాలు ప్రారంభించేవారు. కుట్రలు చేసేవారు. ఇక ముందు ఆ అవకాశం లేదు. గాజు గ్లాస్ గుర్తు జనసేనకు మాత్రమే ఉంటుంది. ఇతరులకు కేటాయించే అవకాశాలు ఉండవు. పదిహేనేళ్ళ కష్టం ఒక్క ఎన్నికతో.. ఒక్క విజయంతో తీర్చేసి అన్ని లెక్కలు పవన్ కళ్యాణ్ సరిచేశాడు. భారతదేశంలోని ప్రాంతీయపార్టీల్లో జనసేనది ఓ ప్రత్యేక పేజీ. ప్రత్యేక శైలి. నాడు ఎన్టీఆర్ పార్టీ పెట్టిన సమయంలో నాయకుడికి, క్యాడర్ కు, నాయకుడికి ప్రజలకు మధ్య ఓ భావోద్వేగం ఉన్నట్లు పవన్ కు ఆంధ్రా ప్రజలకు కూడా ఓ ఆత్మీయ అనుబంధం, భావోద్వేగం కనబడుతోంది. పవన్ ఇదే పంథాలో ఆంధ్రా రాజకీయాల్లో ఉంటూ ఆంధ్రా ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తే భవిష్యత్ లో ఆయన అనుకున్న లక్ష్యాలన్నీ చేరుకోవడం అసాధ్యం కాదు.



## అమెరికా అధ్యక్షుడా.. మజాకా

### భలే భలే సౌకర్యాలు


అమెరికా అధ్యక్షుడు అనగానే ముందుగా గుర్తొచ్చేంది వైట్ హౌస్. దీనినే శ్వేత సౌధం అని కూడా పిలుస్తారు. అమెరికా అధ్యక్షుడిని శ్వేతసౌధానికి అధిపతి అని కూడా అంటారు. ఆరు అంతస్తుల ఈ భవనాన్ని 1800లో నిర్మించారు. తర్వాత కాలక్రమేణా హంగులు జోడించుకుంటూ వస్తున్నారు. 55,000 వేల చదరపు అడుగులు కలిగిన ఈ భవనంలో 132 గదులు, 35 బాత్ రూమ్‌లు ఉన్నాయి. ఇందులోనే టెన్నిస్ కోర్ట్, జాగింగ్ ట్రాక్, మూవీ థియేటర్, స్విమ్మింగ్ పూల్ వంటివి ఉంటాయి. అధ్యక్షుడి భోజనం ఏర్పాట్ల కోసం నిత్యం ఐదుగురు చెఫ్‌లు పనిచేస్తుంటారు. అంతేకాదు శ్వేతసౌధం కాకుండా బ్లెయిర్ హౌస్ అనే అతిథి గృహం కూడా అధ్యక్షుడికి ఇస్తారు. ఇది శ్వేతసౌధం కంటే పెద్దగా సుమారు 70 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. ఇందులో 119 గదులు, అతిథుల కోసం 20 బెడ్ రూములు, 35 బాత్ రూమ్‌లు, 4 డైనింగ్ హాల్స్, జిమ్, సెలూన్ లాంటివి ఉంటాయి. ప్రెసిడెంట్ జీతానికొస్తే.. అధ్యక్షుడి వార్షిక ఆదాయం 4 లక్షల డాలర్లు ఉంటుంది. భారత కరెన్సీ ప్రకారం ఇది రూ.3.3 కోట్లు వరకు ఉంటుంది. అంటే నెలకు రూ.28 లక్షల వేతనం అందుతుంది. ఈ మొత్తాన్ని అమెరికా కాంగ్రెస్ 2001లో నిర్ణయించింది. అప్పటి నుంచి ఈ మొత్తంలో ఎలాంటి మార్పు లేదు. అమెరికా అధ్యక్షుడు రిటైరయ్యాక కూడా వార్షికంగా 2 లక్షల డాలర్లు అందుకుంటారు. అంతేకాదు 1 లక్ష డాలర్ల అవెన్సు రూపంలో ఇస్తారు. అమెరికా అధ్యక్షుడి వేతనంతో పాటు, వ్యక్తిగత, అధికారిక ఖర్చుల కోసం ఏటా 50 వేల డాలర్లు (రూ.42 లక్షలు) అందిస్తారు. ప్రయాణ ఖర్చుల కోసం మరో లక్ష డాలర్లు(రూ.84 లక్షలు), వినోదం కోసం మరో 19 వేల డాలర్లు (రూ.16 లక్షలు) ఇస్తారు. ఇవన్నీ కలిపితే ఏటా అధ్యక్షుడికి 5.69 లక్షల డాలర్ల వరకు అందుతుంది. ఇక అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టడానికి ముందు డెకరేట్ చేయడానికి మరో లక్ష డాలర్లు చెల్లిస్తారు. అమెరికా అధ్యక్షుడు ప్రయాణించడానికి ఓ ప్రత్యేక విమానాన్ని అందుబాటులో ఉంచుతారు. ఇదే ఎయిర్ ఫోర్స్ వన్ విమానం. ఇందులో సకల సౌకర్యాలు ఉంటాయి. ఈ విమానం గాలిలో ఉండగానే ఇంధనాన్ని నింపుకొనే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ విమానంలో దాదాపు సకల సౌకర్యాలు ఉంటాయి. అమెరికా అధ్యక్షుడు స్థానికంగా ప్రయాణించడానికి ఉన్న హెలికాప్టర్ పేరు మెరైన్ వన్. గంటకు సుమారు 241 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ హెలికాప్టర్.. భారీ పేలుళ్లను తట్టుకోగలదు. ఇందులో ఉన్న మూడు ఇంజిన్‌లలో ఒకటి ఫెయిల్ అయినా ఎగరగలదు. ఇలాంటివి ఒకేలా ఉండే ఐదు హెలికాప్టర్లు ఉంటాయి. అధ్యక్షుడు ఎందులో ప్రయాణిస్తున్నాడో శత్రువులకు తెలియకుండా ఇలా ప్లాన్ చేశారు. ప్రపంచంలోనే అత్యంత భద్రమైన కారును అమెరికా అధ్యక్షుడి ప్రయాణానికి వినియోగిస్తారు. దీన్ని బీస్ట్ గా పిలుస్తారు. అధునాతన ఫీచర్లతో, భారీ భద్రతా ప్రమాణాలతో ఈ కారును తయారు చేశారు. అధ్యక్షుడు ఏ దేశానికి వెళ్లినా ఆయనతో పాటు బీస్ట్ ని కూడా తీసుకెళ్తారు. అమెరికా అధ్యక్షుడితో పాటు వారి కుటుంబ సభ్యులకు 24/7 సీక్రెట్ సర్వీస్ భద్రత ఉంటుంది.

- మహా, స్పెషల్ డెస్క్

# పెదవులు బాగా పగులుతున్నాయా..

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!

సాధారణంగా చాలా మందికి చలికాలంలో పెదవులు పగులుతుంటాయి. అయితే కొందరికి ఈ సమస్య ఎల్లప్పుడూ ఉంటుంది. పెదవులు పగిలి అంద విహీనంగా కనిపిస్తుంటాయి. దీంతో నలుగురిలోనూ తిరగలేకపోతుంటారు. పెదవులు పగలడం అన్నది సహజంగానే జరిగే ప్రక్రియ అయినప్పటికీ కొందరికి ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. పెదవులు మంటగా అనిపిస్తాయి. కొందరికి రక్తం కూడా వస్తుంటుంది. అయితే ఇందుకు ఖరీదైన చికిత్స తీసుకోవాల్సిన పనిలేదు. ఎలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం లేదు. మన ఇంట్లో ఉండే పలు సహజసిద్ధమైన పదార్థాలను వాడితే చాలు, పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులు అందంగా మారుతాయి. ఇక అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.



**కొబ్బరినూనె..**

పగిలిన పెదవులను అందంగా మార్చేందుకు కొబ్బరినూనె ఎంతగానో పనిచేస్తుంది. కొబ్బరినూనెను రాత్రి పూట పెదవులకు రాయాలి. మరుసటి రోజు ఉదయం గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే పెదవులు పగలడం తగ్గుతుంది. కొబ్బరినూనెలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉంటాయి. ఈ నూనెలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు పగిలిన పెదవులకు మరమ్మత్తులు చేస్తాయి. దీంతో పొడిబారడం కూడా తగ్గుతుంది. పెదవులు అందంగా మారి కాంతివంతంగా ఉంటాయి. అలాగే పగిలిన పెదవుల సమస్య నుంచి బయట పడేందుకు తేనె కూడా అద్భుతంగా పనిచేస్తుంది. తేనెలో సహజసిద్ధమైన హీలింగ్ గుణాలు ఉంటాయి. అందువల్ల పెదవులకు తేమ లభిస్తుంది. చర్మానికి మరమ్మత్తులు చేస్తుంది. తేనెను పెదవులకు రాసి కొన్ని నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజుకు 3 సార్లు చేస్తుంటే పగిలిన పెదవులు మళ్లీ సాధారణ స్థితికి వస్తాయి. పెదవులుగా తేమగా ఉండి అందంగా కనిపిస్తాయి.

**కలబంద గుజ్జు..**

కలబంద గుజ్జును కూడా పగిలిన పెదవలుపై రాస్తుండవచ్చు. దీంతో పెదవులకు కావల్సిన తేమ లభిస్తుంది. కలబంద గుజ్జు పెదవులకు తేమను, చల్లదనాన్ని అందిస్తుంది. కలబందలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు పగిలిన పెదవులను తిరిగి సాధారణ స్థితికి తీసుకువస్తాయి. రోజూ పెదవులకు కలబంద గుజ్జును రాస్తుంటే ఫలితం ఉంటుంది. అలాగే పెదవులకు నెయ్యిని కూడా రాయవచ్చు. ఇది చర్మానికి తేమను, కాంతిని అందిస్తుంది. కొద్దిగా నెయ్యి తీసుకుని పెదవులకు రాసి కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజుకు 2 సార్లు చేస్తుండాలి. దీంతో పగిలిన పెదవులు తిరిగి పూర్వ స్థితికి వస్తాయి. పెదవులను సంరక్షించడంలో నెయ్యి అద్భుతంగా పని చేస్తుంది. ఇది చర్మానికి మరమ్మత్తులు చేస్తుంది.

**కీరదోస..**

మీ పెదవులు పగిలిపోయి బాగా ఇబ్బంది పెడుతుంటే కీరదోసను కూడా ఉపయోగించవచ్చు. కీరదోస ముక్కలను పెదవులను సున్నితంగా మసాజ్ చేస్తుండాలి. కనీసం 5 నిమిషాల పాటు ఇలా చేయాలి. ఇలా రోజుకు కనీసం 3 సార్లు చేస్తుండాలి. దీంతో పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులకు తేమ లభిస్తుంది. అవి మృదువుగా కాంతివంతంగా మారుతాయి. కీరదోసలో నీటి శాతం ఎక్కువ కనుక పెదవులకు తేమ లభించి అందంగా మారుతాయి. అలాగే గులాబీ పువ్వులను పేస్ట్‌లా చేసి దాన్ని పెదవులకు రాస్తుండాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుంటే పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులు అందంగా పింక్ రంగులోకి మారుతాయి. కాంతివంతంగా కనిపిస్తాయి. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే పెదవులు పగలడాన్ని తగ్గించుకోవచ్చు. పెదవులు అందంగా కూడా కనిపిస్తాయి.

## కవిత శీర్షిక: విలయ తాండవం

కళ్ల ముందు కర్కషత్వం కుళ్ళు
చూపుతుంటే
కళ్లప్పగిచ్చి చూస్తుంటావా?
మనిషితత్వం మంటగలుస్తుంటే,
మతోన్మాదం కయ్యానికి కాలు
దూస్తూంటే
కునుకుపాటు నిద్రావస్థలో నీళ్లు
మింగుతావా?

నీ నరనరాన రక్తప్రవాహం
స్తంభించిందా?
లేక రక్తానికి బదులు ఒళ్లంతా మూత్రం
పారుతోందా?

నీ జాతి ఒకపక్క ఆర్తనాదాల విషాదగీత
మవుతుంటే
నీ పడకింట గుబులు లేకుంట ఎట్లా దీర్ఘ
నిద్రలో శయనిస్తున్నావు?

ఏదో రోజు
ఈ రాక్షసత్వం నీ దాకా చేరుతుంది
జాగ్రత్తా!
ఈ బల ప్రయోగం నిన్ను తాకక మునుపే
మేల్కొని ఎదురెళ్ళు.

ఆకలి రోదనలు కాదు
అస్తిత్వ వాదనలు జరుపు!
కళ్లెంబట కన్నీళ్ళకి బదులు నెత్తురు
బొట్లు కార్చు!

విప్లవాన్ని ఆవాహన చేసుకుంటా
విలయ తాండవమై విజృంభించు!
నీ ఆశయ సాధనలో ఓ కొత్త సృష్టికి
రూపమివ్వు!

(నిత్యం దళితులపై జరుగుతున్న
దాడులను వ్యతిరేకిస్తూ...)




-బాలాజీ పోతుల
(మ్యాథ్స్ టీచర్), 8179283830,
నారాయణఖేడ్, సంగారెడ్డి.

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

# 99.1 కోట్లకు చేరిన భారత ఓటర్ల సంఖ్య

## మహిళా ఓటర్లు 48 కోట్లు.. ఎన్నికల కమిషన్ వెల్లడి

**మహా, నేషనల్ బ్యూరో**: భారత్‌లో ఓటర్ల సంఖ్య 100 కోట్లకు చేరువైంది. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటర్ల సంఖ్యను ఎన్నికల సంఘం బుధవారం వెల్లడించింది. దేశంలో మొత్తం 99.1 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఈసీ ఈ ప్రకటనలో పేర్కొంది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంతో పోలిస్తే, 2 కోట్లకు పైగా కొత్త ఓటర్లు తమ పేరు నమోదు చేసుకున్నరని తెలిపింది. గతేడాది పార్లమెంట్ ఎన్నికలప్పుడు 96.88 కోట్ల మంది ఓటర్లుండగా, ఈసీ తాజా లెక్కల ప్రకారం నేడు ఈ సంఖ్య 99.1 కోట్లకు చేరింది. ఇందులో 1829 సంవత్సరాల వయసున్న యువతీయువకులు 21.7 కోట్ల మంది ఉన్నారు. అతి త్వరలోనే భారత్‌తో ఓటర్ల సంఖ్య 1 బిలియన్ (100 కోట్లు)కు చేరుతుందని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. 'మన ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటుతోంది. అతి త్వరలోనే 100 కోట్ల మార్క్ కూడా అందుకుంటాం. ఇది ప్రజాస్వామ్యంలో ఓ రికార్డ్ కానుంది. ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, బిహార్, పంజాబ్ రాష్ట్రాలు ఓటర్ల జాబితా సవరించాల్సి ఉంది. ఆ నివేదిక వచ్చిన తరువాత మన ఓటర్ల సంఖ్య తొలిసారి ఈజీగా 99 కోట్లు దాటేస్తుంది. అందులో మహిళా ఓటర్లు 48 కోట్లు ఉండవచ్చు' అని రాజీవ్ కుమార్ అన్నారు. కాగా, జనవరి 25వ తేదీని జాతీయ ఓటరు దినోత్సవంగా పరిగణిస్తారు. 1950 జనవరి 25న ఎన్నికల సంఘం వ్యవస్థాపన జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నాం.





మహా స్పెషల్

## గోదావరి జలం కోసం పాదయాత్ర

అనంతరం రెండవ ఘట్టం పవిత్ర గోదావరి జలం కోసం పాదయాత్ర మొదలైంది. మెస్రం వంశీయులు తెల్లని వస్త్రాలు ధరించి మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని హస్తిన మడుగు కు కాలినడకన ప్రయాణ మయ్యారు.ఈనెల 17న అక్కడకు చేరుకుని గోదారమ్మకు ప్రత్యేక పూజలు చేసి తమ కలశాలలో గోదావరి నీరు నింపుకుని వంటలు వండుకుని భోజనం చేసి తిరిగి కేస్లాపూర్ కు బయలు దేరుతారు.ఈ నెల 24న ఇంద్రవెల్లి లోని ఇంద్రాదేవి కి పూజలు చేసి 25న కుటుంబ సమేతంగా ఎడ్ల బండ్లపై కేస్లాపూర్ కు చేరుకుంటారు. అక్కడ ఇంద్రాదేవి వెలిసినందువల్లే ఇంద్రవెల్లి అని పేరు వచ్చిందని కథనం.

## 22 పొయ్యిలు

జాతరకు వచ్చే మేస్రం వంశీయులు వేలాది మంది ఉన్నా వారు వంట చేసుకునేది మాత్రం 22 పొయ్యిల మీదే. ఈ పొయ్యిలు కూడా ఎక్కడపడితే అక్కడ పెట్టడానికి వీల్లేదు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రహరీ గోడ లోపల, గోడకు చుట్టూ దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక అరలు (దుగుడు) ఉన్నాయి. ఆ దీపాల కాంతుల వెలుగులో 22 పొయ్యిల్లో మేస్రం వంశీయుల వంతుల వారిగా వంటలు చేసుకుంటారు. మిగితా జాతుల వారు వారికిష్టమైన చోట వంటలు చేసుకుంటారు.



# నాగోబా జాతర సందడి

### దేశంలోనే రెండో అతిపెద్ద ఆదివాసీ గిరిజన సంబరం

- ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో కొలువైన నాగోబా
- ఏటా పుష్యమాస అమావాస్య అర్ధరాత్రి మహా పూజ
- 5 రోజుల పాటు జాతర ఉత్సవాలు
- ఈనెల 28న మహా పూజ.. 31న దర్బార్

**ఆదిలాబాద్ మహా :**

దేశంలోనే రెండో అతిపెద్ద ఆదివాసీ గిరిజన ఉత్సవం నాగోబా జాతర.సర్పజాతిని పూజించడమే ఈ పండగ ప్రత్యేకత. ఈ అమావాస్యరోజు తమ ఆరాధ్య దైవమైన నాగోబా (శేషనారాయణమూర్తి) పురివిప్పి నాట్యమాడు తాడని గిరిజనుల నమ్మకం. అమావాస్య నాడు సరిగ్గా సాయంత్రం ఏడు గంటల నుంచి రాత్రి పన్నెండు గంటల మధ్య కాలంలో గిరిజన పూజారులకు తమ ఆరాధ్య దైవం ఆదిశేషువు కనిపిస్తాడనీ,వారందించే పాలు తాగి ఆశీర్వదించి అదృశ్యమవుతాడని గిరిజనులు విశ్వసిస్తారు.ఆదివాసీ గిరిజనుల్లో మేస్రం వంశీయుల ఆరాధ్యదైవం నాగోబా దేవాలయం ఆదిలాబాద్ పట్ట ణానికి 40 కిలోమీటర్ల దూరంలో ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్ గ్రామంలో ఉంది. ఈజాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. జాతర సమయాలలో ఆదివాసీలతో పాటు లక్షలాది మంది దర్శించుకుంటా రు..నాగోబాను కొలిస్తే పంటలు బాగా పండుతాయని, శాంతి విరాజిల్లుతుందని, రోగాలు నయమవుతాయని గిరిజనుల విశ్వాసం.

## ప్రచార రథం

జాతరకు సంబంధించి పలు ఘట్టాలు మొదలయ్యాయి. ఈనెల 2న నెలవంక కనిపించిన తెల్లవారి మురాడిలో ఉమ్మడి జిల్లాలోని మెస్రం వంశీయులు కేస్లాపూర్లో నాగోబా మురాడి వద్ద పీఠాధిపతి మెస్రం వెంకట రావు నేతృత్వంలో సమావేశమై. ప్రచారయాత్ర, గంగాజలయాత్ర, మహాపూజ, జాతర నిర్వహణపై చర్చించారు.మురాడిలో ప్రత్యేక పూజల అనంతరం రథాన్ని ప్రారంభించారు. గ్రామపొలిమేర వరకు మెస్రం వంశంలోని అల్లుడు కచ్చలం నడపగా అక్కడి నుంచి ఆలయ కటోడాల ఆధ్వర్యంలో ఈ యాత్ర సాగించారు. ముందుగా ఆనవాయితీగా సిరికొండ మండల కేంద్రంలోని కుమ్మరి వద్ద మహాపూజకు అవసరమయ్యే కుండల తయారీకి ఆర్డరిచ్చారు. ఏడు రోజుల పాటు ఈ ప్రచార రథం సిరికొండ , రాజంపేట్ ,కొలాడి , సోయం గూడ,గిన్నెర , సాలెవాడ, వడగావ్ గ్రామాలలో జాతర కార్యక్రమాల గురించి ప్రచారం చేపట్టి తిరిగి ఈనెల 9వ తేదీన కేస్లాపూర్ కు చేరుకుంది.

## మహా పూజ

కేస్లాపూర్ గ్రామంలోని మర్రి చెట్ల వద్దకు చేరుకోని మూడు రోజులపాటు అక్కడ సాంప్రదాయక పూజా కార్యక్రమా లు నిర్వహించి, ఈనెల 28వ తేదీన అర్ధరాత్రి అమావాస్య రోజు హస్తిన మడుగు గోదావరి నుండి సేకరించిన పవిత్ర గోదావరి జలాలతో నాగోబాకు అభిషేకం నిర్వహించి, ఆల యాన్ని శుద్ధి చేసి, మహాపూజను ప్రారంభించనున్నారు. మహా పూజ అనంతరం 5 రోజుల పాటు జాతర ఘనంగా నిర్వహిస్తారు. నాగోబా పూజల అనంతరం నాగోబా ఆలయ ఆవరణలో ఉన్న పుట్టను మట్టితో మెత్తడంలో మేస్రం వంశీయుల అల్లుళ్లకు పెద్దపీట వేస్తారు. అల్లుళ్లు మట్టిని కాళ్లతో తొక్కి మెత్తగా చేస్తే కూతుళ్లు ఆ మట్టితో పుట్టను మెత్తి (అలికి) మొక్కులు తీర్చుకుంటారు. అల్లుళ్లు మట్టిని తొక్కినందుకు వారికి ప్రత్యేక నజరానా అందజే యడం సంప్రదాయం.

## భేటింగ్

మెస్రం వంశస్థుల్లో వివాహమైన నూతన వధువులను తప్పక కేస్లాపూర్‌లో నాగోబా దేవుని వద్దకు తీసుకెళ తారు. ఆమె చేత దేవునికి పూజ చేయించి వధువును పరిచయం చేస్తారు. దీన్నే 'భేటింగ్ కీయ్‌వాల్' అంటారు. ఎప్పటి వరకైతే మెస్రం తెగ వధువు ఈ పరిచయ వేదికలో పాల్గొనదో అప్పటి దాకా వారు నాగోబా దేవుణ్ని చూడడం, పూజించడం నిషిద్ధం. వధువులు ఇంటి నుంచి ఎడ్లబండి వెనుక వెదురు బుట్టలో పూజసామాగ్రిని పట్టు కొని, కాలినడకన బయలుదేరతారు. కేస్లాపూర్‌లోని నాగోబా గుడిని చేరుకుంటారు. పరిచయం చేయాల్సిన వధువులను 'భేటి కొరియాడ్' అని పిలుస్తారు. వధువులు ఇద్దరు చొప్పున జతలుగా ఏర్పడి ముఖం నిండా తెల్లటి దుస్తులతో ముసుగు ధరిస్తారు. పూజా కార్యక్షికమా నికి ముందు నాగోబా దేవుని దగ్గరకు వారిని తీసుకెళ్లి పరిచయం చేస్తారు.

## దర్బార్

ఈ జాతరలో కీలమైన మూడోరోజు నిర్వహించే గిరిజన దర్బార్ ఈ నెల 31న జరగనుంది. స్వాతంత్ర్యం రాకముందు నిజాం పాలనలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీలు నివసిస్తున్న తండాలు, గూడేలకు, గ్రామాలకు కనీస సౌకర్యాలు ఉండేవి కావు. ఆదివాసీల జీవన విధానంపై అధ్యయనం కోసం ఆస్ట్రియాకు చెందిన హైమన్ డార్ఫ్ దంపతులను ఈ ప్రాంతానికి పంపారు.ఆ దంపతులను నాగోబా జాతర ఆకర్షించింది..జాతర మూడవ రోజున వారి సమస్యలు తెలుసుకునేందుకు సమావేశం నిర్వహించేవారు..దానినే దర్బార్ గా పిలిచేవారు. ఈ దర్బార్ లో ఆదివాసీల సమస్యలను తెలుసుకొని నిజాం ప్రభువుకు అందించేవారు. అలా తొలిసారి 1942లో దర్బార్ నిర్వహించారు. అదే ఆనవాయితీగా కొనసాగుతోంది. స్వాతంత్ర్యానంతరం జిల్లా కలెక్టర్ , ప్రజా ప్రతినిధుల సమక్షంలో దర్బార్ జరుగుతుంది. జాతర పూర్తయ్యాక అక్కడి నుంచి శ్యాంపూర్‌లోని (బోడుందేవ్) జాతరకు వెళ్లి ఎవరి గృహాలకు వాళ్లు వెళతారు.ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారు.









# ఎమ్మెల్యే పద్మారావుకు కేటీఆర్ పరామర్శ



**హైదరాబాద్, జనవరి 22, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను పరామర్శించారు.ఉత్తరాఖండ్ పర్యటనకు వెళ్లిన ఆయన అస్వస్థతకు గురై చికిత్స అనంతరం హైదరాబాద్ చేరుకున్న విషయం తెలిసిందే.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం మధ్యాహ్నం సికింద్రాబాద్ మోండా మార్కెట్ సమీపాన ఉన్న గౌడ్ నివాసానికి వెళ్లి ఆయన్ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్,వీ.శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,మాజీ ఎంపీ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ సలీం తదితర ప్రముఖులు పద్మారావును పరామర్శించారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

- కుటుంబ క్షేమం కోసమైన హెల్మెట్ ధరించి వాహనం నడపండి
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**వరంగల్, మహా:** మీ కుటుంబం క్షేమం కోసమైన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహన దారులకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని రోడ్డు రవాణా శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసి బైక్ ర్యాలీకి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరయ్యి ర్యాలీలో పాల్గోన్నారు. ఈ ర్యాలీని పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి పచ్చ జెండా పూపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సి వుంటుందని ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని. హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలని. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో అధికంగా తలకు గాయాలు అయి వాహనదారుడు మరణిస్తున్నాడని. ప్రతి వాహన దారుడు క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, మీ అధారపడి జీవిస్తున్న మీ కుటుంటుంబ కోసమైన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడం అవసరమని తెలియజేసారు. ఈ కార్యక్రమములో జిల్లా రవాణాశాఖాధికారి పుప్పాల శ్రీనివాస్, అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఎసిపిలు సత్యనారయణ,నాగయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్,చంద్రశేకర్‌తో పాటు రోడ్డు రవాణా శాఖ ,పోలీసుశాఖ చెందిన అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# పిల్లలకు సకాలంలో వ్యాధినిరోదక టీకాలు అందించాలి



**ములుగు, మహా :** విద్యార్థులకు సకాలంలో వ్యాధి నిరోదక టీకాలు ఇవ్వాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు అన్నారు. వెంకటాపురం( రామప్ప) మండలంలోని జవహర్ నగర్ ఆరోగ్య ఉపకేంద్రంలో జరుగుతున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఒక రోజు ముందుగానే టీకాలు తీసుకునే పిల్లల లిస్టును తయారు చేసుకోవాలని, పిల్లలను టీకాలు ఇచ్చే కేంద్రానికి తీసుకురావాలని ఆశా కార్యకర్తలకు తెలిపారు. జాతీయ టిబి నియంత్రణ కార్యక్రమం, లెప్రసీ కార్యక్రమ అమలు తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టిబి వ్యాధిగ్రస్తుల నమోదు సంఖ్యను పెంచి, రోగులు క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. అదే విదంగా ఇంటింటా సందర్శన చేస్తూ స్పర్శ లేని మచ్చలున్న వ్యక్తులను గుర్తించి వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబి, కీటక జనిత, లేప్రోసి నిరోధక ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్, ఎమ్మెల్యే



**వరంగల్, మహా:** బల్దియా పరిధిలోని 1&2 రెండవ డివిజన్ల లోని గుండ్ల సింగారం భగత్ సింగ్ నగర్ విజయ లక్ష్మి కాలనీ పెగడ పెల్లి వంగపహాడ్ లో గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యం లో స్మార్ట్ సిటీ నిధులు రూ.331.50 లక్షల అంచనా వ్యయం తో నిర్మించనున్న డ్రైనేజీ లు సి సి రోడ్ లకు వర్ధన్న పేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు తోకలిసి శంఖుస్థాపన చేసిన నగర మేయర్ గుండు సుధారాణి. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్ మాజీ కార్పొరేటర్ కల్పన పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, మహా :** నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నెల 28న నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు ధర్నా నిర్వహించాలంటూ టైమ్ ఫిక్స్ చేసింది. ఈ బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, పలువురు నాయకులు హాజరు కానున్నారు.

# సివిల్స్ 2025 నోటిఫికేషన్ విడుదల

**979 పోస్టులను గుర్తించిన యూపీఎస్సీ**

**ఫిబ్రవరి 11 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**ఢిల్లీ, మహా:** సివిల్స్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామ్ 2025కు సంబంధించిన నోటిఫికేషన్‌ను యూపీఎస్సీ బుధవారం విడుదల చేసింది. ఈ ఏడాది సుమారుగా 979 పోస్టులను భర్తీ చేయనున్నట్లు నోటిఫకేషన్‌లో పేర్కొన్నారు. ఆశావహులైన అభ్యర్థులు ఫిబ్రవరి 11లోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. అభ్యర్థులు upsconline.gov.inలో దరఖాస్తు చేసుకోవడానికి ముందు వన్ టైం రిజిస్ట్రేషన్ ప్రొఫైల్‌ను క్రియేట్ చేసుకోవాలని చెప్పింది. ఈ ఓటీఆర్ జీవితాంతం పని చేస్తుందని, ఇప్పటికే ఓటీఆర్ క్రియేట్ చేసుకున్న వాళ్లు నేరుగా అప్లికేషన్‌ను నింపుకోవచ్చని చెప్పింది. ఓటీఆర్‌లో తప్పులను సరి చేసుకోవడానికి అభ్యర్థులకు ఒక సారి అవకాశం ఇవ్వనున్నారు. ఫ్రెష్‌గా ఓటీఆర్ క్రియేట్ చేసుకున్న వారికి ఫిబ్రవరి 18 వరకు తప్పులను సరి చేసుకునే అవకాశం ఉంటుంది.

# ప్రజా అభిమానాన్ని తిరిగి పొందాలనే తాపత్రయం అభినందనీయం

- రెండు రోజుల్లో పదవి దిగిపోతూ కూడా ఇంకా ప్రజలకు ఏదో చేయాలనే తపన
- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రజా ఆశీస్సులు మీ పైన ఉండాలనేది నా ఆకాంక్ష
- ఇల్లందు మున్సిపల్ పాలక వర్గాన్ని ఉద్దేశించి మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు
- జనరల్ బాడీ సమావేశానికి హాజరు.. సీఎం చొరవతో 76 జీవో సమస్య పరిష్కరిస్తానని హామీ







**ఇల్లందు, జనవరి 22, మహా:** ప్రజలు మీకు ఇచ్చిన అవకాశాన్ని .... మీకు పంచిన ప్రేమ అభిమానాలను తిరిగి పొందాలనే తాపత్రయం అభినందనీయమని ఇల్లందు మున్సిపల్ పాలకవర్గాన్ని ఉద్దేశించి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. ఇల్లందు నియోజకవర్గంలో బుధవారం పర్యటించిన మంత్రి ఇల్లందు మున్సిపాలిటీలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ .... మరో రెండు మూడు రోజుల్లో మున్సిపల్ కౌన్సిలర్ల పదవీకాలం ముగుస్తుందని అయినా కూడా ఇంకా తమ తమ వార్డుల్లో పరిష్కారం కానీ సమస్యలను పరిష్కరించాలని తమను అభ్యర్థించడం మంచి పరిణామమని తెలిపారు. ఎవరు అవునన్నా కాదన్నా ఇల్లందు మున్సిపాలిటీ ఇంతగా అభివృద్ధి చెందడానికి ముఖ్య కారణం ఇప్పటి మున్సిపల్ పాలక వర్గానిదేనన్నారు. అభివృద్ధిలో కౌన్సిలర్లు చూపించిన పట్టుదల రాష్ట్రంలోని మిగిలిన మున్సిపాలిటీలకు కూడా ఆదర్శంగా నిలిచాయన్నారు. రాబోయే ఎన్నికల్లోనూ వారే తిరిగి కౌన్సిలర్లుగా ఎన్నిక అవ్వాలని ఆకాంక్షించారు. ఇందుకోసం తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 76జీవో సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇల్లందు పట్టణం వ్యాప్తంగా అన్ని వార్డుల్లో త్వరలోనే సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ , డీఎస్పీ సమన్వయంతో ఈ పని పూర్తి అవుతుందని తెలిపారు. అనంతరం పదవీకాలం ముగుస్తున్న సందర్భంలో ఇప్పటి వరకు వారు చేసిన సేవలను అభినందిస్తూ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లను మంత్రి పొంగులేటి శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 108,1962 వాహనాల ఆకస్మిక తనిఖీ

**ఇబ్రహీంపట్నం, జనవరి 22 మహా:** 108,1962 పశు సంచార అంబులెన్స్ వాహనాలను, రాష్ట్ర 108 ప్రాజెక్ట్ హెడ్ డా" భాగీష్ మిశ్ర శుక్రవారం ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్ వాహనాలలో ఆక్సిజన్, మందులు పరికరాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 108,1962 వాహనాలు అత్యవసర సమయంలో ఉపయోగించబడతాయి, కనుక ఎప్పటికప్పుడు ఆక్సిజన్, మందులు లాంటి వాటిని అందుబాటులో ఉంచుకోవాలని వాహన నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజరు శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ రాజాబాబు, డాక్టర్లు, ఈటీఎం భాస్కర్, పైలట్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు భద్రతపై విద్యార్థులచే ర్యాలీ




**ఇబ్రహీంపట్నం, జనవరి 22 మహా:** జాతీయ రోడ్డు భద్రతా 2025 వారోత్సవాలలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగింది. జాతీయ రోడ్డు భద్రతపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించేందుకు, బుధవారం మండల విద్యాధికారి హిర్యా నాయక్ ఆధ్వర్యంలో, జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట్ రెడ్డి, లావణ్య, పిడీలు సుశీల, రాజు నాయక్, రాజు, విజయ భాస్కర్, రాములు, ఎంఆర్సి సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించాలి
- నగర మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్, మహా:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని కుంటి భద్రయ్య గుడి వద్ద ఏర్పాటు చేసిన వార్డు సభ కార్యక్రమానికి గౌ.పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నగర మేయర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భం గా మానిఫెస్టో లో ఇచ్చిన హామీల మేరకు అధికారంలోకి వచ్చిన నెలలోపు ఆరు పథకాలను ప్రారంభించడం జరిగిందని కొన్ని సంవత్సరాల నుండి జారీ చేయని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి ప్రభుత్వం ఇటీవల క్షేత్రస్థాయిలో సర్వేలు కూడా నిర్వహించడం జరిగిందని అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందజేయడమే లక్ష్యంగా వార్డు సభలను నిర్వహిస్తూ దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని దరఖాస్తు చేసుకొనని లబ్ధిదారుల ఎమ్మార్వో కార్యాలయాల్లో గాని మున్సిపల్ కార్యాలయంలో గాని దరఖాస్తులు సమర్పించవచ్చని అర్హులైన వారిని దశలవారీగా ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అధికారులు స్లమ్ ప్రాంతాల పైన ప్రత్యేక దృష్టి సారించి వారి అవసరాలను గుర్తించి అవసరం మేరకు వారి సమస్యలను తన దృష్టికి గాని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. త్వరలో డివిజన్ పర్యటనలు ఏర్పాటు చేయనున్నామని ఇందులో భాగంగా నియోజక వర్గంలోని ప్రతి డివిజన్ లలో క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించి అధికారులతో స్థానిక డివిజన్ కార్యకర్తలతో వేరువేరుగా సమావేశాలు నిర్వహించి డివిజన్ లో చేపట్టాల్సిన అభివృద్ధికి కార్యక్రమాలకు రూపకల్పన చేసి అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం అమలుకు నోచుకోని ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డ్ ల జారీ కి చొరవ చూపి వాటిని అర్హులకు అందజేయడానికి వార్డు సభల నిర్వహణకు చొరవ చూపిన సీఎం రేవంత్ రెడ్డికి మేయర్ ఈ సందర్భం గా ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తూ అమలు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని,రేషన్ కార్డుల జారీ తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అనునది నిరంతర ప్రక్రియ అని ఏలాంటి అపోహలను నమ్మవద్దని రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కి సంబంధించిన రూ.173 కోట్ల స్టాంపు డ్యూటీ చెల్లించడం వల్ల అట్టి నిధులను రాష్ట్ర ప్రభుత్వం నగరం లో వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేయడానికి ఉపయోగిస్తుందని గత ప్రభుత్వ హయాం లో చేపట్టిన అభివృద్ధి పనులకు చెందిన పెండింగ్ బకాయి లు రూ.187 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని మేయర్ గుర్తు చేశారు. ఈ సందర్భం గా వివిధ పథకాలు అందజేత కోసం ప్రజలు అందజేసిన దరఖాస్తులను ఎమ్మెల్యే మేయర్ లు స్వీకరించి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి డివిజన్ అధ్యక్షులు పూర్ణ , మాజీ కౌన్సిలర్ బుద్ధ జగన్ రుద్ర శ్రీనివాస్ ఎం డి ఫ్యూర్ఖాన్ కొలిపాక పద్మ ఎస్ డి రఫీక్ తహసీల్దార్ ఇక్బాల్ టి ఎం సి రమేష్ ఆర్ ఐ లు విజయ్ గిరి బాబు లింగ మూర్తి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.





# పోలీసుశాఖలో పదోన్నతి ఉత్సాహంతోపాటు బాధ్యతకూడా పెరుగుతుంది

**ములుగు జిల్లా ఎస్పీ శబరీష్**

**ములుగు, మహా :** పోలీసు శాఖలో పదోన్నతి పొందినవారికి ఉత్సాహంతో పాటు బాధ్యత కూడా పెరుగుతుందని ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. ఇటీవల రామగుండం నుండి ఎస్సైలు పదోన్నతితో బదిలీపై ములుగు వచ్చిన సందర్భంగా వారికి, ములుగు నుండి ఎస్సైగా పదోన్నతితో బదిలీపై ఒకరు వెళ్ళగా శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడు కుంటూ, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించాలన్నారు. సుదీర్ఘ సేవలు, క్రమశిక్షణ కృషిని గుర్తించిన ఈ ప్రమోషన్‌లు పోలీస్ విభాగానికి ప్రోత్సాహకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ములుగు ఎస్పీ కార్యాలయంలో ప్రమోషన్ పొందిన అధికారులు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణలో డ్రైపోర్టును నిర్మిస్తాం

**: సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మహా:** తెలంగాణకు తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేక రోడ్డు, రైలు మార్గాలతో అనుసంధానం చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌస్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ డ్రైపోర్టును సమీపంలోని మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం చేస్తామన్నారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరమ్, సీఐఐ, హీరో మోటో కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రపంచస్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అందరూ సహకరించాలని కోరారు. హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలన్నారు. తెలంగాణలోని నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని కోరారు. ప్రజలు తక్కువ ఖర్చుతో వేగంగా ప్రయాణించాలనేది ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

# ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తం

**అనాజ్పూర్ గ్రామ సభలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**



**అబ్దుల్లాపూర్మెట్,జనవరి 22, మహా:** పార్టీ ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీల అమలు ప్రక్రియను గ్రామ సభల ద్వారా ఎన్నుకోవాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. అందులో భాగంగానే బుధవారం అబ్దుల్లాపూర్మెట్ మండలం అనాజ్పూర్ గ్రామ సభను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తున్నామన్నారు. గ్రామ సభలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇల్లు లేని పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని పేద మహిళలకు సంవత్సరానికి రూ. 12 వేల మహిళా భృతి, భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అందజేస్తామని హామీనిచ్చారు. అనాజ్పూర్లో నివసించే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలతో పాటు,సామాజిక భవనాలు నిర్మిస్తామన్నారు. ఇల్లు కట్టుకోవడానికి భూమిలేని పేదులకు ఇందిరమ్మ ఇంటి స్థలాలు అందజేస్తామన్నారు. సంక్షేమ పథకాలు అందజేసే బాధ్యత అధికారులదేనని అన్నారు.ప్రతి గడపకు వెళ్లి అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో ప్రజలను పట్టించుకోలేదన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. నిరుపేదలకు ఇల్లు కానీ, ఇండ్లు స్థలాలు కానీ ఇచ్చిన దాఖలులేవన్నారు. గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కరాచారి, తహసీల్దార్, సుదర్శన్రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, మాజీ జెడ్పీటీసీ బింగి దాసు గౌడ్, మాజీ సర్పంచ్లు పాల్గొన్నారు.

## ట్రంప్ ఈవెంట్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నీతా..

### కట్టూ బొట్టుతో ఆకట్టుకున్న మిసెస్ అంబానీ



రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ.. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ఆ సంపన్నుడి సతీమణి నీతా అంబానీ ఆ రేంజ్‌కు తగ్గట్లే ఉంటుంది. ఎక్కడా ఆమె వైభవం తగ్గదు. రిచ్‌నెస్‌కు కేరాఫ్ అడ్రెస్ ఆమె. ఈవెంట్లకు తగ్గట్టు కట్టూబొట్టుతో ఆకట్టుకుంటుంటుంది. బాలీవుడ్ సినీ సెలబ్రిటీలకు తీసిపోని రీతిలో ఫ్యాషన్‌ను ప్రదర్శిస్తుంటారు. పూజా, వివాహాది కార్యక్రమాలకు సంప్రదాయ చీరకట్టులో దర్శనమిచ్చే నీతా.. బిజినెస్ ఈవెంట్లలో అందుకు తగ్గట్టు దుస్తులను ధరిస్తుంటారు. ఇంకా చెప్పాలంటే ఎక్కువశాతం నీతా భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా తనకు ఎంతో ఇష్టమైన చీర కట్టునే ఎంచుకుంటారు. తాజాగా మొన్న జరిగిన అమెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో కూడా నీతా భారతీయ సంప్రదాయమైన చీరకట్టునే ఎంచుకుని మరోసారి తన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రదర్శించారు. ట్రంప్ ఇనాగరేషన్‌కు ముందు జరిగిన ప్రైవేట్ రిసెప్షన్‌లో కాంచీపురం సిల్క్ శారీ ధరించి ఆకట్టుకున్నారు. పింక్, గ్రీన్ బోర్డర్‌తో కూడిన నలుపు రంగు పట్టుచీరలో మెరిసిపోయారు. ఈ చీరను తమిళనాడులోని దేవాలయాల శిల్ప కళను ప్రతిబింబించేలా తీర్చిదిద్దారు. ఈ శారీకి ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్ర డిజైన్ చేసిన మోడ్రన్ బ్లౌజ్‌ను ధరించారు. ఇక చీరతోపాటు ఆమె ధరించిన పచ్చల హారం మరింత ఆకర్షణీయంగా కనిపించింది. ఈ నగలకు సుమారు 200 ఏళ్ల నాటి చరిత్ర ఉందట. ప్యారెట్ షేప్‌లో ఉన్న పెండెంట్‌ను ఈ హారానికి జత చేశారు. ఇక ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో కూడా నీతా డిజైనర్ శారీలో మెరిసిపోయారు. ఏస్ డిజైనర్ తరుణ్ తహిలియాని డిజైన్ చేసిన కశ్మీరీ ఫ్యాబ్రిక్ చీరను ధరించి ఎంతో అందంగా కనిపించారు. ఈ చీరను దాదాపు 1,900 గంటలపాటు శ్రమించి రూపొందించిందిగా తెలిసింది. ఈ చీరకు తగ్గట్టు నీతా ధరించిన బ్లౌజ్ మరింత ఆకర్షణీయంగా ఉంది. మోడ్రన్ టేపర్డ్ కాలర్డ్ బ్లౌజ్‌కు నెక్‌లైన్ వద్ద చంకీ డైమండ్ బ్రూచ్‌తో ఎంతో అందంగా తీర్చిదిద్దారు. చీర కంటే ఈ బ్లౌజే చాలా హైలెట్‌గా ఉంది. ఇక చీరకు తగ్గట్టుగానే చెవిపోగులు, రింగ్, బ్యాంగిల్ ధరించింది నీతా. సింపుల్ హెయిర్‌స్టైల్, మేకప్‌తో 60 ఏళ్ల నీతా.. చాలా యంగ్‌గా కనిపించారు. నీతా లుక్ ఈవెంట్‌కు హాజరైన ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకర్షించింది. ట్రంప్ ఈవెంట్‌లో నీతా అంబానీ హైలెట్‌గా నిలిచారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఆ ఫొటోలను చూసిన నెటిజన్లు నీతా ఫ్యాషన్ సెన్స్ గురించే మాట్లాడుకుంటున్నారు.







## హెచ్‌సీఎల్ టెక్ విస్తరణ

**హైదరాబాద్:** హెచ్‌సీఎల్ టెక్నాలజీ..హైదరాబాద్‌లో నూతన సెంటర్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ క్లయింట్లకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌మిషన్ సొల్యూషన్స్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నగరంలో కొత్తగా సెంటర్‌ను ఆరంభించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో 5 వేల మంది కూర్చోవడానికి వీలుంటుందన్నారు.

**విప్రో కన్జ్యూమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్**

విప్రో అనుబంధ సంస్థయైన విప్రో కన్జ్యూమర్ కేర్ అండ్ లైటింగ్ సంస్థ..హైదరాబాద్‌లో ఐవోటీ ఆధారిత ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. రాష్ట్రంలో అత్యాధునిక లైటింగ్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సెంటర్‌ను నెలకొల్పినట్లు, దేశంలో ఇది రెండో సెంటర్‌ని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ అనూజ్ ధీర్ తెలిపారు.

## బ్రాండ్లలో మేటి.. భారతీయ ఐటీ



**న్యూఢిల్లీ :** దేశీయ ఐటీ దిగ్గజాలు అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తాచాటాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత విలువైన సంస్థల జాబితాలో ఐదు సంస్థలు చోటు దక్కించుకున్నాయి. వీటిలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రాలు ఉన్నాయని బ్రాండ్ ఫైనాన్స్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయంగా టాప్10 విలువైన సంస్థల్లో అమెరికా ఎప్పటిలాగే 40 శాతంతో తొలిస్థానంలో నిలిచింది. 36 శాతం వాటాతో భారత్ ఆ తర్వాతి స్థానంలో నిలిచినట్లు వెల్లడించింది. యూఎస్ టెక్నాలజీ దిగ్గజం యాక్సెంచర్ వరుసగా ఏడోసారి అత్యంత విలువైన సంస్థగా తన స్థానాన్ని కొనసాగించింది. దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 21.3 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువ(11 శాతం ఎగబాకింది)తో రెండో స్థానం దక్కించుకున్నది. వరుసగా నాలుగో సారి ఈ స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. మరోవైపు, 2025లో అత్యంతవేగవంతమైన ఐటీ సర్వీసుల బ్రాండ్‌గా హెచ్‌సీఎల్ టెక్నాలజీ అవతరించిందని పేర్కొంది. గడిచిన ఐదేండ్లుగా తొలిస్థానంలో ఉన్న ఇన్ఫోసిస్‌ను వెనక్కినెట్టి హెచ్‌సీఎల్ ఈ స్థానాన్ని దక్కించుకున్నదని బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. మొత్తం ఐటీ విలువల్లో 36 శాతం వాటాతో భారత్ రెండోస్థానంలో కొనసాగుతున్నది. గత కొన్నేండ్లుగా నిరాశాజనక పనితీరు కనబరిచిన అమెరికా మార్కెట్ తిరిగి పుంజుకోవడం దేశీయ ఐటీ సంస్థలకు కలిసొచ్చిందని, ముఖ్యంగా నూతన ఆర్డర్లు రావడంతో దేశీయ ఐటీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంది. మూడోస్థానంలో నిలిచిన ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ 15 శాతం ఎగబాకి 16.3 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. ఇదే స్థానంలో కొనసాగడం వరుసగా నాలుగోసారి. ఇన్ఫోసిస్ సీఈవో పరేఖ్ నాయకత్వంలో సంస్థ అన్ని విభాగాల్లో రాణిస్తున్నదని, పనితీరు మెరుగుపడటంతోపాటు ఇన్నోవేషన్‌లో దూసుకుపోతున్నదని పేర్కొంది. అలాగే హెచ్‌సీఎల్ టెక్నాలజీ బ్రాండ్ విలువ 17 శాతం ఎగబాకి 8.9 బిలియన్ డాలర్లకు చేరుకోగా, విప్రో విలువ 6 బిలియన్ డాలర్లు కాగా, టెక్ మహీంద్రా కూడా టాప్10లో చోటు దక్కించుకున్నాయి. అలాగే టాప్25 గ్లోబల్ ర్యాకింగ్ సంస్థల్లో తొలిసారిగా హెక్సావేర్ టెక్నాలజీ ప్రవేశించింది.

## ఐపీవో షేర్లలో ప్రీలిస్టింగ్ ట్రేడింగ్!

### పరిచయం చేసే యోచనలో సెబీ

### గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టడానికే




**ముంబై, జనవరి 21:** గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీలిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు. తద్వారా గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టాలని చూస్తున్నట్టు చెప్పారు. రెండు అగ్రశ్రేణి ప్రాక్సీ అడ్వైజరీ సంస్థలు ఈ పనిలోనే నిమగ్నమయ్యాయని, త్వరలోనే ఓ పోర్టల్ ప్రారంభం కావచ్చన్నారు. సదరు లావాదేవీలన్నీ ఇందులో నిక్షిప్తమవుతాయని, కంపెనీల్లో పాలనాపరమైన ప్రమాణాలను నిర్వహించడంలోనూ ఇది దోహదపడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**సెబీ ఏం చెప్తున్నదంటే..**


ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది. ఈ సమయంలో ఇన్వెస్టర్లు, ఆథరైజ్డ్ కాని డీలర్ల నడుమ అనధికార, నియంత్రణలేని క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటినే గ్రే మార్కెట్ కార్యకలాపాలుగా పేర్కొంటున్నారు. అందుకే అనధికారికంగా జరుగుతున్న ఈ లావాదేవీలకు.. మదుపరులు కోరుకుంటే సక్రమ రీతిలో ఎందుకు జరుగడానికి అవకాశం ఇవ్వొద్దని ఆలోచించామని బచ్ చెప్తున్నారు.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL




## అపార్ట్‌మెంట్ పార్కింగ్ కాంప్లెక్స్ నుంచి పడిన కారు..



**ముంబై:** కారును పార్కింగ్ చేస్తుండగా డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో రివర్స్ గేర్‌లో ఉన్న ఆ కారు పార్కింగ్ కాంప్లెక్స్ గోడను వెనుక నుంచి ఢీకొట్టింది. ఫస్ట్ ఫ్లోర్ నుంచి ఆ కారు కింద పడింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని పూణేలో ఈ సంఘటన జరిగింది. విమన్ నగర్‌లోని శుభ గేట్‌వే అపార్ట్‌మెంట్‌లో వాహనాల పార్కింగ్ కోసం మొదటి అంతస్తులో స్థలం ఉంది. ఆదివారం ఉదయం బ్లాక్ కారును పార్క్ చేసేందుకు డ్రైవర్ ప్రయత్నించాడు. అయితే రివర్స్ గేర్ వేయడంతో నియంత్రణ కోల్పోయాడు. దీంతో మొదటి అంతస్తులో ఉన్న పార్కింగ్ ప్రాంతంలోని గోడను ఆ కారు ఢీకొట్టింది. గోడ పగలడంతో ఎత్తు నుంచి అది కిందపడింది. ఆ సమయంలో అక్కడున్న వారు వెంటనే స్పందించారు. నిటారుగా పడిన కారులో చిక్కుకున్న డ్రైవర్ బయటకు వచ్చేందుకు సహకరించారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో నెటిజన్లు భిన్నంగా స్పందించారు. పార్కింగ్ ఏరియాలోని గోడ నాణ్యతపై కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవేళ కారు పడిన చోట ఎవరైనా ఉంటే వారి పరిస్థితి ఏంటని మరికొందరు ప్రశ్నించారు.

## బిల్డింగ్ నాలుగో అంతస్తు నుంచి.. ఇద్దరు పిల్లలను విసిరేసి చంపిన తల్లి




**డామన్:** భార్యాభర్తల మధ్య గొడవ పిల్లల ఉసురు తీసింది. ఒక తల్లి తన ఇద్దరు కుమారులను బిల్డింగ్ నాలుగో అంతస్తు నుంచి కిందకు విసిరేసింది. దీంతో చిన్నారులైన ఆ పిల్లలు మరణించారు. అనంతరం బిల్డింగ్ పైనుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ఆ మహిళ ప్రయత్నించగా భర్త అడ్డుకుని కాపాడాడు. కేంద్రపాలిత ప్రాంతమైన డామన్ డయూలో ఈ సంఘటన జరిగింది. జనవరి 20న రాత్రివేళ డామన్ జిల్లా నాని డామన్ ప్రాంతంలోని దల్వాడ ప్రాంతంలో నివసిస్తున్న భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో ఆగ్రహించిన సీమా యాదవ్, మూడేళ్ల లోపు వయస్సున్న తన ఇద్దరు కుమారులను బిల్డింగ్ నాలుగో అంతస్తులోని అపార్ట్‌మెంట్ బాల్కానీ నుంచి కిందకు విసిరేసింది. అనంతరం ఆమె కూడా కిందకు దూకి ఆత్మహత్యకు ప్రయత్నించింది. అయితే అప్రమత్తమైన భర్త ఆమెను పట్టుకుని వెనక్కిలాగాడు. కాగా, తల్లి విసిరేయడంతో బిల్డింగ్ పైనుంచి పడిన ఇద్దరు చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే వారు మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. దీని గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పిల్లలను చంపిన తల్లి సీమాను అరెస్ట్ చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కర్ణాటకలో రోడ్డు ప్రమాదం

### 11 మంది మృతి.. మరో 15 మందికి గాయాలు



బుధవారం ఉదయం కర్ణాటకలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున నష్టపరిహారం అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం ఉదయాన్నే ఉత్తర కన్నడ, రాయ్‌చూర్ జిల్లాల్లో రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఉత్తర కన్నడ ప్రమాదంలో 11 మంది, రాయ్‌చూర్ ప్రమాదంలో నలుగురు మరణించారు. ఈ రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారికి సరైన వైద్య సదుపాయం అందేలా చూడాలని సీఎం సిద్ధరామయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా కర్ణాటకలో బుధవారం ఉదయం రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఉత్తర కన్నడ జిల్లాలోని యల్లాపుర సంతలో పండ్లు విక్రయించేందుకు కొంతమంది ట్రక్కులో వెళ్తుండగా ఆ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో 11 మంది మరణించారు. మరో 15 మంది గాయపడ్డారు. సావనూర్ - హుబ్బళి రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. రాయ్‌చూర్ జిల్లాలోని సింధనూర్‌లో మరో రోడ్డు ప్రమాదం జరిగింది. వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో 10 మంది గాయపడ్డారు.

## మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం.. 20 మంది దుర్మరణం..!

**మహా:** మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్ సమీపంలో ట్రైన్ ప్రయాణికులపై ట్రైన్ దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 15 మంది మృతిచెందారు. ఇందుకు సంబంధించి ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. జల్ గావ్ జిల్లా పరండా రైల్వే స్టేషన్ సమీపంలోని పాచోరా ప్రాంతంలో పుష్పక్ ట్రైన్ వేగంగా వెళ్తోంది. ఈ క్రమంలో లోకో పైలట్ బ్రేకులు వేశారు. బ్రేకులు వేయడంతో రైలు చక్రాల నుంచి పొగ వచ్చింది. దీంతో ఆ పొగను చూసిన ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ట్రైన్ లో మంటలు వ్యాపించాయంటూ గట్టిగా అరుస్తూ ప్రాణభయంతో పరుగులు తీశారు. వారిలో చాలామంది రైలులోంచి దూకేశారు. అందులో ఉన్న మిగతా ప్రయాణికులు చైన్ లాగి ట్రైన్ నుంచి పట్టాలు దాటే ప్రయత్నం చేశారు. ఇలా పట్టాలు దాటుతుండగా ఎదురుగా వస్తున్న కర్నాటక ఎక్స్ ప్రెస్ రైలు ప్రయాణికులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 15 మంది వరకు మృతిచెందినట్లు సమాచారం. 40 మంది వరకు గాయపడినట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న రెస్క్యూ బృందాలు వెంటనే సంఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశాయి.



## వారందరినీ సెలవులో ఉంచండి.. ట్రంప్ మరో సంచలన నిర్ణయం




రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బందికి లేఆఫ్‌లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగానే ఆ విభాగాల సిబ్బంది అందరినీ సెలవులో ఉంచాలని ఆదేశించారు. ఈ ఆదేశాలతో ట్రంప్ కార్యవర్గం ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం సాయంత్రం 5 గంటల్లోపు వారందరినీ వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా పూర్తిగా తొలగించాలని ఉత్తర్వుల్లో ట్రంప్ కార్యవర్గం స్పష్టం చేసింది. అంతేకాకుండా డీఈఐ సంబంధిత శిక్షణ కార్యక్రమాలను కూడా తక్షణమే ముగించాలని ఏజెన్సీలకు సూచించింది. ఈ విభాగాలు చేసుకున్న ఒప్పందాలను కూడా క్యాన్సిల్ చేయాలని ఆదేశించారు. దీంతో ఇప్పటికే కొన్ని వెబ్ సైట్లను అధికారులు తొలగించారు. కాగా, ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. శ్వేతసౌధంలోకి అడుగుపెట్టిన వెంటనే షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటున్నారు. బాధ్యతలు చేపట్టిన గంటల వ్యవధిలోనే గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేశారు. అంతేకాదు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా ఉపసంహరణ, క్యాపిటల్ హిల్‌పై దాడి కేసులో 1600 మంది మద్దతుదారులకు క్షమాభిక్ష, జన్మతః పౌరసత్వంపై వేటు వంటి వందకు పైగా అంశాలకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు.



## వీల్‌చైర్‌పై రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవలే ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండు వారాల క్రితం జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయింది. అప్పటి నుంచి రష్మిక ఇంట్లోనే ఉంటూ రెస్ట్ తీసుకుంటున్నారు. తాజాగా రష్మిక వీల్‌చైర్‌పై దర్శనమిచ్చారు. కాలికి కట్టుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన రష్మిక.. కారు దిగగానే వీల్‌చైర్‌లో కూర్చుని వెళ్లారు. ఆ సమయంలో ముఖం కనిపించకుండా మాస్క్ పెట్టుకుని, తలకు క్యాప్‌తో దర్శనమిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు రష్మిక త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు.




## ఔరంగజేబుగా అక్షయ్ ఖన్నా.. చావా నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్

బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ ఛావా. నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్‌పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్‌జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుండగా.. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా వాలంటైన్స్ డే కానుకగా.. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి వరుస అప్‌డేట్‌లను ప్రకటిస్తున్నారు మేకర్స్. ఇప్పటికే శంభాజీ మహరాజ్ పాత్రలో విక్కీ కౌశల్ ఫస్ట్ లుక్‌తో పాటు అతడి భార్య ఏసు బాయి పాత్రలో రష్మిక ఫస్ట్ లుక్‌లను చిత్రబృందం విడుదల చేసింది. ఇప్పుడు తాజాగా ఈ సినిమా నుంచి బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. అక్షయ్ ఖన్నా ఈ సినిమాలో మొగల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్రలో కనిపించబోతున్నాడు. మొఘల్ సామ్రాజ్యాన్ని అతి క్రూరంగా పాలించిన మొఘల్ షాహెన్‌షా ఔరంగజేబు! అంటూ అతడి పోస్టర్‌ను పంచుకుంది. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ను రేపు విడుదల చేయనున్నట్లు తెలిపింది. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంకు ఏ.ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.



## 200 కోట్ల క్లబ్‌లో సంక్రాంతికి వస్తున్నాం

వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ తెరకెక్కించిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' బాక్సాఫీస్ బరిలో రికార్డు వసూళ్లతో సంచలనం సృష్టిస్తున్నది. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా వారం రోజుల్లోనే 203కోట్లకు పైగా కలెక్షన్స్‌ను సాధించిందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు అమెరికాలో కూడా రికార్డు స్థాయి వసూళ్లను రాబడుతున్నదని, అక్కడ ఇప్పటివరకు 2.3 మిలియన్ డాలర్లకుపైగా వసూలు చేసిందని మేకర్స్ తెలిపారు. వీటితో పాటు వెంకటేష్ కెరీర్‌లోనే అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా 'సంక్రాంతికి వస్తున్నాం' నిలవడం విశేషం. మరోవారం పాటు పెద్ద చిత్రాల రిలీజ్‌లు లేకపోవడంతో 'సంక్రాంతికి వస్తున్నాం'కలెక్షన్స్ మరింతగా పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదు: దిల్ రాజు

ఐటీ అధికారులు మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్‌లో సోదాలు కొనసాగిస్తున్నారని తెలిసిందే. నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు, పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఇంట్లో కూడా తనిఖీలు చేపట్టారు. మరోవైపు దిల్ రాజు సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ.. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారని వార్తలు వచ్చాయని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐటీ దాడులపై దిల్ రాజు స్పందించారు. ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదన్నారు. ఇండస్ట్రీ మొత్తం ఐటీ దాడులు కొనసాగుతున్నాయని ఓ ప్రకటనలో తెలియజేశారు. ఐటీ అధికారులు మంగళవారం హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి.

**వారిసు వసూళ్లు రూ.120 కోట్లు మాత్రమే..**

సినిమాలకు పెట్టుబడులు.. వచ్చిన ఆదాయం ఇతర అంశాలపై దిల్ రాజును ప్రశ్నించగా... తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు సమాచారం.

### ఒకే రోజు టీవీలోకి అమరన్, క సినిమాలు

## ప్రీమియర్ డేట్, టైం ఇవే

**ఈ రెండు సినిమాలు రిపబ్లిక్ డే కానుకగా జనవరి 26న (ఆదివారం) ప్రీమియర్ కానున్నాయి. అమరన్ తెలుగు వెర్షన్ స్టార్ మా ఛానెల్‌లో సాయంత్రం 5:30 గంటల నుంచి ప్రీమియర్ కానుండగా.. క సినిమా సాయంత్రం 6 గంటల నుంచి ఈటీవీలో ప్రీమియర్ కానుంది. బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమాలు మరి టీవీలో ఎలాంటి టీఆర్పీ రేటింగ్ నమోదు చేస్తాయనేది ఆసక్తికరంగా మారింది.**




# క్రీడా వార్తలు | SPORTS NEWS


### సాహో జొకో.. హోరాహోరీ పోరులో అల్కరాజ్‌పై

# అద్భుత విజయం

## ఆస్ట్రేలియా ఓపెన్ సెమీస్‌కు అర్హత

### పోరాడిన ఓడిన స్పెయిన్ కుర్రాడు

**వయసు, గాయం, పటిష్ట ప్రత్యర్థి.. కెరీర్‌లో 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ వేటలో ఉన్న నొవాక్ జొకోవిచ్‌ను ఇవేమీ ఆపలేకపోయాయి. అచ్చొచ్చిన ఆస్ట్రేలియా ఓపెన్‌లో తనకు ఎదురేలేదంటూ ఈ సెర్బియా దిగ్గజం మరోసారి రుజువు చేశాడు. గత రెండు వింబుల్డన్ ఫైనల్స్‌లో తనను ఓడించి.. ఇటీవల కాలంలో తనకు కొరకరాని కొయ్యగా మారిన కార్లొస్ అల్కరాజ్‌తో హోరాహోరిగా జరిగిన ఆస్ట్రేలియా ఓపెన్ క్వార్టర్స్ పోరులో జొకో అనుభవం ముందు స్పెయిన్ కుర్రాడు తలవంచక తప్పలేదు. నువ్వానేనా అన్నట్లు సాగిన పోరులో అనుభవజ్ఞుడైన జొకోదే పైచేయి అయ్యింది. సెట్ సెట్‌కు తన ఆటతీరుకు మరింత మెరుగులు అద్దిన జొకో..ఓవరాల్‌గా గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో 50వ సారి సెమీస్‌కు చేరాడు.**



**మెల్‌బోర్న్:** టెన్నిస్ ఓపెన్ ఎరాలో మునుపెవరికీ సాధ్యం కాని విధంగా 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ వేటలో ఉన్న నొవాక్ జొకోవిచ్.. ఆ దిశగా కీలక ముందడుగు వేశాడు. తనకు అచ్చొచ్చిన ఆస్ట్రేలియా ఓపెన్‌లో జొకో అనుభవం ముందు యువ సంచలన కార్లొస్ అల్కరాజ్ తలవంచాడు. మెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో ఏడో సీడ్ జొకో 46, 64, 63, 64తో అల్కరాజ్‌ను ఓడించి ఈ టోర్నీలో రికార్డు స్థాయిలో 12వ సారి సెమీఫైనల్స్‌కు చేరాడు. ఆద్యంతం హోరాహోరీగా మూడున్నర గంటల పాటు సాగిన మ్యాచ్‌లో విజయం కోసం కోర్టులో ఇరువురూ కొదమసింహాల్లా పోరాడారు. భారీ ర్యాలీలు, బలమైన ఫోర్‌హ్యాండ్ షాట్లతో అలరించిన ఇద్దరూ.. ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్‌కు ముందే అభిమానులకు ఫైనల్ మజాను అందించారు.

### తొలి సెట్ ఓడినా..

**మ్యాచ్‌లో ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన అల్కరాజ్ తొలి సెట్‌ను గెలుచుకుని పైచేయి సాధించాడు. అదే సమయంలో జొకో ఎడమ కాలికి గాయం కావడంతో అతడు వైద్య సాయం తీసుకుని తిరిగొచ్చాక మొదలైంది అసలు ఆట. రెండో సెట్ ఆరంభం నుంచే తనలోని అసలైన ఆటగాడిని బయటకు తీసిన జొకో.. మ్యాచ్‌పై పట్టు బిగించాక ఇక వెనక్కి తగ్గలేదు. రెండో సెట్‌లో 3-0తో ఆధిక్యంలో ఉండగా అల్కరాజ్ కూడా వరుసగా పాయింట్లు సాధించి స్కోరును సమం చేశాడు. కానీ జొకో మాత్రం వరుసగా రెండు గేమ్‌లు గెలిచి సెట్‌ను సొంతం చేసుకున్నాడు. అల్కరాజ్ పుంజుకునేందుకు ప్రయత్నించినా ఆ అవకాశమివ్వలేదు. మ్యాచ్ మొత్తమ్మీద జొకో 5 ఏస్‌లు సంధిస్తే..అల్కరాజ్ 10 కొట్టాడు. 13 బ్రేక్ పాయింట్లకు జొకో ఆరింటిని కాపాడుకుంటే..అల్కరాజ్ 11లో నాలుగుకే పరిమితమయ్యాడు. జొకో 3సార్లు డబుల్ ఫాల్ట్స్ చేయగా, స్పెయిన్ స్టార్ ఐదు సార్లు తప్పిదానికి పాల్పడ్డాడు. ఈ ఇద్దరి పోరును చూసేందుకు వచ్చిన అభిమానులతో స్టేడియం మొత్తం కిక్కిరిసిపోయింది. జొకోకు ఇది 50వ గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్ కాగా ఆస్ట్రేలియా ఓపెన్‌లో 99వ విజయం. సెమీస్‌లో అతడు జర్మనీ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో అమీతుమీ తేల్చుకోనున్నాడు. మరో క్వార్టర్స్‌లో జ్వెరెవ్ 7-6(7/1), 7-6 (7/0), 2-6, 6-1తో టామీ పాల్ (అమెరికా)ను ఓడించి సెమీస్ చేరాడు.**



## భారత షట్లర్ల శుభారంభం

**జకర్తా:** ఇండోనేషియా మాస్టర్స్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు శుభారంభం చేశారు. ఈ ఏడాది తొలి టైటిల్ వేటలో ఉన్న సాత్విక్ సాయిరాజ్‌చిరాగ్ శెట్టి ద్వయం పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో సాత్విక్ జోడీ 2116, 2115తో చెన్ జి రే లిన్ యు చె (చైనా)ను చిత్తు చేసింది. ప్రపంచ 19వ ర్యాంకు తనీషా జంట 216, 2114తో ఒర్నికసుకిత (థాయ్‌లాండ్)పై అలవోక విజయం సాధించింది.

### వైష్ణవి 5/5.. మలేషియాపై భారత్ రికార్డు విజయం

## హ్యాట్రిక్‌తో అదరగొట్టిన బౌలర్




**కౌలాలంపూర్:** ఐసీసీ అండర్19 మహిళల ప్రపంచకప్‌లో భారత అమ్మాయిలు వరుస విజయాలతో దుమ్మురేపుతున్నారు. మలేషియాతో మంగళవారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో భారత్ 10 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. ఆతిథ్య జట్టును 31 పరుగులకే ఆలౌట్ చేసిన టీమ్‌ఇండియా.. లక్ష్యాన్ని 2.5 ఓవర్లలోనే ఛేదించింది. గత మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను 47 పరుగులకే పరిమితం చేసిన భారత బౌలర్లు..మలేషియా బ్యాటర్లకు ఆ మాత్రం అవకాశం కూడా ఇవ్వలేదు. యువ స్పిన్నర్ వైష్ణవి శర్మ (5/5) ఐదు వికెట్లతో చెలరేగింది. అందులో హ్యాట్రిక్ కూడా ఉండటం విశేషం. రెండో ఎడిషన్‌గా జరుగుతున్న ఈ టోర్నీలో భారత్ తరఫున ఇదే తొలి హ్యాట్రిక్. అయూషి శుక్లా (3/8) ఆ జట్టును కట్టడిచేసింది. మలేషియా బ్యాటర్లలో ఒక్కరు కూడా రెండంకెల స్కోరు చేయకపోగా నలుగురు డకౌట్ అయ్యారు. ఎక్స్‌ట్రాల రూపంలో వచ్చిన 11 పరుగులే ఆ జట్టు ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరు కావడం విశేషం. ఛేదనలో తెలంగాణకు చెందిన గొంగడి త్రిష (12 బంతుల్లో 27 నాటౌట్, 5 ఫోర్లు) దూకుడుగా ఆడటంతో వికెట్ నష్టపోకుండానే భారత్ మ్యాచ్‌లో జయభేరి మోగించింది. వైష్ణవికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. తాజా విజయంతో గ్రూప్‌ఏలో భారత్ 4 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. లంకకూ 4 పాయింట్లే ఉన్నా నెట్‌న్ రేట్ విషయంలో భారత్ మెరుగ్గా నిలిచింది. లీగ్ దశలో భారత్.. గురువారం శ్రీలంకతో ఆఖరి మ్యాచ్ ఆడనుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com